



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 11-06-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 226 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# వెదురు పెంపకాన్ని ప్రోత్సహించండి

## ప్రొఫెషనలిజం ద్వారా ఆదాయాలు పెంచండి...

## రెవెన్యూ ఎర్నింగ్ శాఖలపై సమీక్షలో సీఎం జగన్



తాడేపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెవెన్యూ ఎర్నింగ్ శాఖలపై శుక్రవారం సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి.. పలువురు మంత్రులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. సీఎం జగన్ అధ్యక్షతన జరిగిన రెవెన్యూ ఎర్నింగ్ శాఖలపై రివ్యూ టీమింగ్‌లో.. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్స్, రవాణా, భూగర్భగనులు, అటవీ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు సీఎం జగన్. అదే సమయంలో ఆదేశాలు, కీలక సూచనలతో పాటు ప్రొఫెషనలిజం ద్వారా ఆదాయాలు పెంచుకోవాలని అధికారులకు సూచించారాయన.

ఓటీఎస్ పథకం కింద లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లను వేగంగా పూర్తిచేయాలని సీఎం జగన్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. టిడ్కోకు సంబంధించి కూడా రిజిస్ట్రేషన్లను పూర్తిచేయాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లోకి రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చాక.. సిబ్బందికి, ఆపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఎలాంటి సేవలు పొందవచ్చు అనే దానిపైనా అవగాహన కల్పించాలి. కేవలం ఆస్తుల రిజిస్ట్రేషనే కాకుండా.. రిజిస్ట్రేషన్ పరంగా అందించే ఇతర సేవలపైన కూడా పూర్తిస్థాయి సమాచారం, అవగాహన కల్పించాలి.

రిజిస్ట్రేషన్ ప్రక్రియతో న్యాయపరంగా ఎలాంటి హక్కులు వస్తాయి, ఎలాంటి భద్రత వస్తుందన్న విషయాలను తెలియజేయాలి. అక్టోబరు 2న తొలివిడతగా.. గ్రామాల్లో శాశ్వత భూ హక్కు, భూ రక్ష పత్రాలతో పాటు సంబంధిత సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు అందించడానికి చర్యలు తీసుకోవాలి అని సీఎం జగన్ ఆదేశించారు.

ఈ సందర్భంగా అధికారులు.. ఇప్పటికే 650 గ్రామాల్లో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పత్రాలతో పాటు రిజిస్ట్రేషన్ సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు, ఈ గ్రామాల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టినట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. అంతేకాదు.. 14వేలమంది గ్రామ, వార్డు సెక్రటరీలకు రిజిస్ట్రేషన్‌పై శిక్షణ కూడా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో.. రిజిస్ట్రేషన్ సేవలు, భూ హక్కు-భూ రక్ష కింద పత్రాలు అందించే గ్రామాల సంఖ్యను పెంచడానికి ప్రయత్నించాలని సీఎం జగన్, అధికారులకు సూచించారు.

**వెదురు పెంపకాన్ని ప్రోత్సహించండి: సీఎం జగన్**

వెదురు పెంపకాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని అటవీశాఖకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే.. మైనర్ మినరల్‌కు సంబంధించి కార్యకలాపాలు నిర్వహించని క్వారీలు 2,700కుపైగా ఉన్నాయని, కార్యకలాపాలు తిరిగి ప్రారంభించాల్సిన అవసరం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ అంశంపై దృష్టి సారించాలని, తద్వారానే ప్రభుత్వానికి ఆదాయాలు పెరుగుతాయని సీఎం జగన్ చెప్పారు.

ఏపీఎండీసీ నిర్వహిస్తున్న సులియారీ బొగ్గు గనుల నుంచి ఉత్పత్తి ప్రారంభమైందని అధికారులు వెల్లడించారు. జెన్‌కో సహా.. రాష్ట్రంలోని పలు పరిశ్రమలకు దీని నుంచి బొగ్గు సరఫరా అయ్యేలా

తరువాయి 2లో..

# మీ భాష మారకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

- తండ్రి కొడుకులకు తగిన బుద్ధి చెప్తాం..
- ఎన్.టి.ఆర్ జిల్లాలో వైకాపా నూతన కార్యలయం ప్రారంభం
- వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి హెచ్చరిక



విజయవాడ: ఎన్టీఆర్ జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యాన్ని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి హోం శాఖ మంత్రి తానేటి వనిత, గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మేయర్ భాగ్యలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు హాజరయ్యారు. అన్ని జిల్లాల్లో నూ పార్టీ సొంత కార్యాల యాలు ఏర్పాటు చేస్తాన్నట్లు ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. ఎన్నికలకు సంవత్సరం ముందే 26 జిల్లాలోనూ అందుబాటులోకి వస్తాయన్నారు. పార్టీ

తరువాయి 2లో..

# తిరుచానూరు అమ్మవారిని దర్శించుకున్న సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ



తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు దర్శించుకున్నారు. వారితో పాటు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర ఉన్నారు. ఆలయం వద్ద అధికారులు వారికి ఘనస్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించచకున్న అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. అంతకుముందు తిరుమల శ్రీవారిని జస్టిస్ ఎన్వీ రమణ దర్శించుకున్నారు.

# కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల




విజయవాడ: కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదలైంది. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సాగునీటిని విడుదల చేశారు. ఖరీఫ్ పంట కోసం కృష్ణా డెల్టాలోని ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. కృష్ణా తూర్పు డెల్టాకి 1500 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకి 500 క్యూసెక్కులు సాగునీరు విడుదలైంది. కృష్ణా డెల్టా చరిత్రలో ముందుగానే సాగునీటిని విడుదల చేయడం రికార్డు. నెలరోజుల ముందే సాగునీటిని ప్రభుత్వం విడుదల చేసింది.

కృష్ణా డెల్టా పరిధిలో 13 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. కృష్ణా

తరువాయి 2లో..

# వాళ్లను చంపేస్తారని మేం చెబుతూనే ఉన్నాం..

## తెదేపా అధినేత చంద్రబాబు



అమరావతి: వైకాపా నేతల అవినీతి, దాష్టీకాలకు ఈ మూడేళ్లలో అనేక మంది చనిపోయారని తెదేపా అధినేత చంద్రబాబు ఆరోపించారు. శాంతియుతంగా ఉండే రాష్ట్రాన్ని సీఎం జగన్ వల్లకాడు చేశారని మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వ చర్యలతో ఎంతో మంది చనిపోయారంటూ తెదేపా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'క్విట్ జగన్.. సేవ్ ఏపీ' ఫొటో, వీడియో ప్రదర్శనను చంద్రబాబు

# విశాఖపట్నం పోర్టు అధారిటీ వాణిజ్య సమావేశం

- పోర్టు అధారిటీ 237 కోట్ల రూ..పెట్టుబడి ఖర్చులను చేసింది
- పోర్టులో పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం పోర్టు నుంచి సరుకు రవాణాను మరింత పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపై విశాఖపట్నం పోర్టు అధారిటీ అధ్వర్యంలో వాణిజ్య సమావేశాన్ని పోర్టు సాగరమాలా కన్వేషన్స్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోర్టు చైర్మన్ కె రామమోహనరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి స్థానిక వ్యాపారులు, స్టీమ్ షిప్ ఏజెంట్ల ఆసోసియేషన్, స్టివెడోర్స్ అసోసియేషన్, బివోటి, మరియు పిపిపి ఆపరేటర్లు కంటైనర్ లైసనర్స్ అసోసియేషన్ , తెలంగాణా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్టీ , ఏపి చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రతినిధులు కలిపి సుమారు 130 మంది వరకూ హజరయ్యారు.

ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ మాట్లాడుతూ పోర్టులో మౌలిక వసతుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, పోర్టులో ఉన్న వాణిజ్య పరమైన అవకాశాలు, కంటైనర్ ట్రాన్సిఫ్ మెంట్ హబ్ యొక్క అవశ్యకతను వివరించారు. 2022-23ఆర్థిక సంవత్సరంలోని తొలిరెండు నెలల కాలంలో పోర్టు 14.2 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసిందని గత ఏడాది ఇదే సమయంతో పోల్చుకుంటే ఇది 6 శాతం ఎక్కువ అని చైర్మన్ వెల్లడించారు. పోర్టు చరిత్రలో ఇప్పటి వరకూ చేసిన 72.72 మిలియన్ టన్నుల సరుకు రావణా రికార్డును ఈ ఏడాది అధికమిస్తామని చైర్మన్ అశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పోర్టు అధారిటీ 237 కోట్ల రూపాయల పెట్టుబడి ఖర్చులను చేసిందని మిగిలిన అన్ని మేజర్ పోర్టులలో కెల్లా ఇది ఎక్కువ అని చైర్మన్

తరువాయి 2లో..



# పర్యావరణహితంగా మానవులు నడచుకోవాలి

## - హెచ్ఆర్‌డిసి కేంద్రంలో రిఫ్రెషర్ కోర్స్ ప్రారంభం

## - రెక్టార్ ఆచార్య కె.సమత




ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : పర్యావరణహితంగా మానవులు నడచుకోవాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో నిర్వహిస్తున్న ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ రిఫ్రెషర్ కోర్సును ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జీవవైవిధ్య సమతుల్యత దెబ్బతినకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు కఠిన నియమాలను అవలంభించాల్సిన అవసరం ఉందన్నారు. సమతుల్యత దెబ్బతినడం వలన వరదులు, ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. వాయు కాలుష్యం కారణంగా ప్రతీ సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 4-7 మిలియన్‌ల ప్రజలు మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోందన్నారు. పర్యావరణ క్షీణత జరుగుతోందని, దీనిని నియంత్రించడంలో ప్రతీ వ్యక్తి భాగం కావాలని సూచించారు. అటవీ విస్తీర్ణం తగ్గిపోవడం పెను సవాలుగా మారుతుందన్నారు. హెచ్ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని గ్రీన్ క్యాంపస్‌గా తీర్చిదిద్దడానికి అధికారులు కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏయూ సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్, పర్యావరణ శాస్త్ర ఆచార్యులు ఏ.జె సాల్మన్ రాజు తదితరులు ప్రసంగించారు.

# గ్రామీణ భారతావనికి ఆర్ధిక పరిపుష్టి చేయాలి

## - ఐఐఎం బి ఆచార్యులు భాగవతుల సురేష్

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : గ్రామీణ భారతావరిని ఆర్ధికంగా పరిపుష్టి చేసే దిశగా పనిచేయాలని ఐఐఎం బెంగళూరు ఆచార్యులు భాగవతుల సురేష్ అన్నారు. ఏయూ ఆలుమ్ని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన రీడిఫైనింగ్ రూరల్-అర్బన్ ఇండియా అంశంపై ప్రసంగించారు. సదస్సులో మాట్లాడుతూ గ్రామీణ ఉత్పత్తులకు ఆదరణ, వినియోగం పెరుగుతున్నా వీటి ఆదాయం నేరుగా ఉత్పత్తిదారులకు చేరడం లేదన్నారు. గ్రామీణులను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం ఎంతో అవసరమన్నారు. ఆర్ధిక శక్తిని వారికి చేరువ చేయడం ఎంతో అవసరమన్నారు. ఉత్పత్తిదారులే విక్రేతలుగా మారాల్సిన అవసరం ఉంటుందన్నారు. తద్వారా గ్రామాల నుంచి వలసలు పూర్తిగా నియంత్రించడం సాధ్యపడుతుందన్నారు. టెక్స్‌టైల్, ఫుడ్, హ్యాండీక్రాఫ్ట్స్, ఆర్గానిక్ ఉత్పత్తులపై గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించారు. వారి ఉత్పత్తులకు మరింత విలువను జోడించాలన్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్.పురుషోత్తం, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

# కార్డీలియా క్రూయిజ్‌కు పుదుచ్చేరి సర్కార్ బ్రేక్..




విశాఖపట్నం: విలాసవంతమైన నౌక కార్డీలియా క్రూయిజ్‌కు పుదుచ్చేరి ప్రభుత్వం బ్రేక్ వేసింది. పుదుచ్చేరిలో హాల్ట్‌కి నిరాకరించింది. క్రూయిజ్‌లో కేసీనో, గ్యాంబ్లింగ్ ఉండటంతో అధికారులు అనుమతి ఇవ్వలేదు. తెల్లవారు జామున 4 గంటల నుంచి షిప్ ఆగిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో క్రూయిజ్ ఆపరేట్లు చర్చలు జరుపుతున్నారు. పాండిచ్చేరి అనుమతించకపోతే 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడు రాష్టంలోని కడులూరు పోర్ట్‌లో నౌకను ఆపేందుకు నిర్వాహకులు ప్రయత్నాలు చేస్తున్నారు.

# వాళ్లను చంపేస్తారని మేం చెబుతూనే ఉన్నాం..

ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్లలో 60 మంది తెదేపా ముఖ్య నేతలు, 4వేలకు పైగా గ్రామస్థాయి నేతలపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ప్రజాచైతన్యం కోసమే ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2,552 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని.. 422 మంది నిరుద్యోగులు మరణించారని చంద్రబాబు చెప్పారు. 291 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీలు బలయ్యారని.. 230 మంది నాటుసారాతో మరణించారని, 218 మంది మహిళలు వేధింపులతో ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన వివరించారు.

ఇప్పటికే ప్రజల్లో పోలీసు వ్యవస్థ చులకనైంది..

రాష్టంలో ఎక్కడా శాంతి భద్రతల పరిరక్షణ లేదని చంద్రబాబు దుయ్యబట్టారు. కొత్త డీజీపీ వచ్చినా మార్పు లేదని.. పరిస్థితి ఇంకా దారుణంగా తయారైందన్నారు. ఇప్పటికే ప్రజల్లో పోలీసు వ్యవస్థ చులకనైందని విమర్శించారు. మూడేళ్లలో 24 మంది బీసీ నేతల్ని హతమార్చారని.. పల్నాడులో వరుస హత్యలు పట్టవా? అని ఆయన నిలదీశారు. నేరస్థులకు వంతపాడుతున్నందుకు పోలీసులు సిగ్గుపడాలన్నారు. తప్పు చేసిన పోలీసులకు శిక్ష తప్పదని.. జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఓ ఎస్సీ డ్రైవర్ సుబ్రహ్మణ్యంను ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే పోలీసులు చోద్యం చూశారని మండిపడ్డారు. ప్రజా సంఘాలు ఆందోళన చేస్తే తప్ప ఎమ్మెల్సీని అరెస్ట్ చేయరా? అని చంద్రబాబు నిలదీశారు. అనంతబాబు చేసిన హత్య నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే కోనసీమలో అల్లర్లు సృష్టించారని ఆరోపించారు.

సీబీఐకి సమర్థత లేకుంటే దేశాన్ని ఎవరు కాపాడతారు?

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధం ఉన్నవారు ఒక్కొక్కరు చనిపోతున్నారని చంద్రబాబు అన్నారు. ఈ కేసు విచారణ చేపడుతున్న సీబీఐకి సమర్ధత లేకపోతే దేశాన్ని ఎవరు కాపాడతారని ఆయన ప్రశ్నించారు. శ్రీనివాసరెడ్డి, గంగాధరరెడ్డి మరణాల సంగతేంటని నిలదీశారు.

# దక్షణంలో గడప-గడప కు మన ప్రభుత్వం

## - పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖ దక్షణం (విజయభాను న్యూస్): విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 27వార్డ్ , రెడ్డి హాస్పిటల్, రామాటాకీస్ దగ్గరలో భగత్ సింగ్ నగర్ కోలని 1086141 సచివాలయం. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 3ఏళ్ల పాలనకు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అధ్యక్షతన చేపట్టిన గడప-గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక పట్టణ ప్రజానీకం సీఎం జగన్ కు & ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెల్పుతూ బ్రహ్మరధం పడుతూ పూలమాలలతో అభినందించారు. ఎమ్మెల్యే వాసుపల్లి సారధ్యంలో జగనన్న ప్రభుత్వం ప్రజలకు అందించిన సహాయాన్ని గుర్తు చేస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటిని తక్షణమే పరిష్కరిస్తూ ప్రజలందరి దీవెనలు అందుకుంటూ జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో 27వార్డ్ పరిధిలో రెడ్డి గారి హాస్పిటల్ ఏరియా, శ్రీనగర్, హిందు-ముస్లిం కోలని ఏరియా లలో సుమారుగా 450 మంది లబ్ధిదారులకు మన ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు పత్రాలు అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా శ్రీనగర్ లో నివసించే లిశ్రీమతి పరిసరాల మంగమ్మలి గారి ఒక్క కుటుంబానికి అక్షరాలా లి?.2,35,680/-లి లు సీఎం జగన్ గారి చల్లని దీవెనలతో మనందరి ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందటం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తూన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందరినీ పలకరిస్తూ ఈ 3ఏళ్ల పాలనలో మీరు సంతృప్తిగా ఉన్నారా, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే మాకు తెలుపండి తప్పకుండా వాటిని పరిష్కరిస్తామని బరోసా ఇచ్చి మరీ వారందరినీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి దీవెనలు అందించాలి అని, మరో సారి ఆశీర్వదించి సీఎం గా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే వాసుపల్లి కోరుతూ ప్రభుత్వం అందిస్తున్న మన అందరి పాలనకు మద్దతుగా ఫోన్ నెంబర్ 82960 82960 కి మిస్డ్ కాల్ చేయించి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ప్రజల వద్ద నుంచి పెద్ద ఎత్తున మద్దతు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు 27వార్డ్ ప్రెసిడెంట్ శ్రీ నీలాపు సర్వేశ్వర రెడ్డి, స్టేట్ డైరెక్టర్ పద్మనాభ అమ్మాజీ , మాజీ వార్డ్ ప్రెసిడెంట్ లెంక శ్రీను, అజయ్ రెడ్డి, నర్సింగ రావు, మధు, శివారెడ్డి, అప్పల రెడ్డి, శివ, అశోక్, నాగరాజు,

33వార్డ్ ప్రెసిడెంట్ శ్రీ రంది గోపి, జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యులు షరీఫ్, స్టేట్ డైరెక్టర్ లు సంకాబక్తుల ప్రసాద్ రావు, సబీరా బేగం, రీసు అనురాధ, స్టేట్ నాయకులు మన్యాల శ్రీనివాస్, ఆడివిష్ణు, సిటీ నాయకులు లాండా రమణ, పాలా శ్రీహరి రెడ్డి, నౌషాద్, బాబ్జి, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజేబుఖాన్, ఎస్.సి సెల్ ప్రెసిడెంట్ బోని దేవా, వైజాగ్ పటం క్లబ్ సెక్రెటరీ రాజపాత్రుడు, సాగర్, బీసెట్టి ప్రసాద్, రమేష్, సారిపల్లి, రమణ, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# వెదురు పెంపకాన్ని ప్రోత్సహించండి

చూసుకోవాలని, దీనివల్ల జెన్‌కో ఆధ్వర్యంలోని విద్యుత్ ప్రాజెక్టులకు మేలు జరుగుతుందన్న సీఎం జగన్ తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా బొగ్గు ధరలు మండిపోతున్న దృష్ట్యా.. ఈ బొగ్గును మన అవసరాలకు వినియోగించుకునేలా చూడాలని సీఎం జగన్ అధికారులతో చెప్పారు. దీనిపై కార్యాచరణ రూపొందించి తనకు నివేదించాలన్న సీఎం జగన్, తదుపరి కూడా బొగ్గుగనుల వేలం ప్రక్రియలో పాల్గొనడంపై దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో వాణిజ్య పన్నుల శాఖ పునర్‌నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు సీఎం జగన్. శాఖలో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యతలపై స్పష్టతతో పాటు డాటా అనలిటిక్స్ విభాగం, లీగల్‌సెల్ కూడా ఏర్పాటు చేయబోతున్నారు. అలాగే.. బకాయిల వసూలుకు ఓటీఎస్ సదుపాయం కల్పించనున్నారు. జూన్‌కల్లా వాణిజ్య పన్నుల శాఖలో ఈ విభాగాల ఏర్పాటు జరగనుంది. వీటితో పాటు అక్రమ మద్యం తయారీ, అక్రమ మద్యం రవాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం జగన్. ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి (ఎక్సైజ్ శాఖ) కె నారాయణ స్వామి, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఇంధన,అటవీ పర్యావరణ, భూగర్భగనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎస్ సమీర్ శర్మ, అటవీ పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ స్పెషల్ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, ఆర్ధికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గనులశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు ఎన్ ప్రతీప్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మీ భాష మారకపోతే పరిణామాలు

# తీవ్రంగా ఉంటాయి

ఆఫీస్ అంటే దేవాలయం లాంటిదని మా నమ్మకమన్నారు. ఈ మేరకు ఎంపీ విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ కుసంస్కారంతో వ్యవహరిస్తోంది. మావాళ్లని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారు. లోకేష్‌కు పుట్టుకతో వచ్చిన సమస్య వలన ఇలా తయారయింది. నిన్న లోకేష్ జూమ్ మీటింగ్ కి కంసమామ జగన్ అంటూ పేరు పెట్టారు. అంటే ఎంత జుగుప్సాకరమైన వ్యవహారాలు చేస్తున్నారో చూడండి. అందుకే ప్రశ్నించటానికి మా వాళ్లు వెళ్లారు. తండ్రి కొడుకులు బుద్ది మార్చుకోకపోతే మేము తగిన బుద్ది చెప్తామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు.

**వాస్తవాలు తెలుసుకోండి**

నిన్నటిది కేవలం ఆరంభం మాత్రమే. రానున్న రోజుల్లో మరింతగా ఎదురుదాడి చేస్తాం. అందుకే ఇకనైనా పద్దతులు మార్చుకోండి. టెన్త్ ఫెయిల్ అవటానికి కారణాలు తెలుసుకోవాలేగానీ సీఎంని తిట్టాల్సిన పనేంటి?. కుసంస్కారంతో మా నాయకులను తిట్టించకుండా వాస్తవాలు తెలుసుకోండి. ప్రజాస్వామ్య పద్దతుల్లో వ్యవహరించండి. లోకేష్ సవాల్‌ని స్వీకరిస్తున్నాం. చర్చకు రావాల్సిందిగా కోరుతున్నా. చంద్రబాబు వచ్చినా సరే చర్చకు మేము సిద్దం. జూమ్‌లో మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పారిపోయారు.

పప్పునాయుడుకి రెఫరెండం అంటే తెలుసా?

ఈ ప్రభుత్వం పేద ప్రజలకు వర్తించే కార్యక్రమాలు చేస్తోంది. అందుకే టీడీపీకి కడుపుమంట. కుప్పంలో కూడా ఓడిపోయినప్పుడే మాకు 175 గ్యారెంటీగా వస్తాయని నమ్మకం ఉంది. మీకు దమ్ముంటే ఆత్మకూరులో పోటీ చేసి రెఫరెండం కోరండి. అసలు పప్పునాయుడుకి రెఫరెండం అంటే తెలుసా?. టెన్త్ క్లాస్ పిల్లలు అడిగితేనే వంశీ, కొడాలి నాని, రజని ఎంటర్ అయ్యారు. వాళ్ల మీద సీఐడీకి ఫిర్యాదు చేయాల్సిన అవసరం ఏంటి?. ఎవరైనా విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని ఉంటే వారింటికి వెళ్లి ఓదార్చాలి.

అంతేగానీ రాజకీయాలు చేయటం కరెక్టు కాదు. బీజేపీ నేతలు తాము ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు చెప్పాలి. మా కార్యకర్తలను పువ్వుల్లో పెట్టుకుని చూసుకుంటాం. ఏ నాయకుడూ కార్యకర్తలను వదులుకోలేరు. కార్యకర్తలు, నాయకుల వలనే 2019లో అధికారంలోకి వచ్చామని విజయసాయిరెడ్డి అన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో గెలుపు కోసం పని చేస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి తానేటి వనిత అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రిగా జిల్లాలో గెలుపుకోసం నావంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లా కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ.. కొత్తగా పార్టీ ఆఫీసు ప్రారంభం సంతోషించదగిన విషయం. నాయకులంతా ఇక్కడ అందుబాటులో ఉంటారు. కార్యకర్తల సమస్యల కృషికి పనిచేస్తాం. పార్టీ అధినేత జగన్ ఆదేశాల మేరకు పని చేస్తాం. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నాయకులతో సమన్వయం చేసుకుంటామని మర్రి రాజశేఖర్ అన్నారు.

## విశాఖపట్నం పోర్టు అధారిటీ వాణిజ్య సమావేశం

తెలిపారు. ఈ ఏడాది మౌలిక వసతుల అభివృద్ధి కోసం పెట్టుబడి వ్యయం కింద సుమారు 208 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈ ప్రాజెక్టులు పూర్తైతే పోర్టు యొక్క గరిష్ట సామర్ధ్యం సాలీనా 127 మెట్రిక్ టన్నుల నుంచి 146 మెట్రిక్ టన్నులకు పెరుగుతుందని తెలిపారు. పోర్టులో పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్నట్లు చైర్మన్ వెల్లడించారు. రాబోయే కాలంలో కార్బన్ ఉద్గారాలను సున్నాకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది పోర్టు పరిసర ప్రాంతాల్లో 30 వేల మొక్కలను నాటేందుకు పోర్టు ప్రణాలికలు రూపొందించింది. సుమారు 60 కోట్ల రూపాయలతో డ్రైనేజి వ్యవస్థను అభివృద్ధి చేయడంతో పాటు స్టాక్ యార్డుల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు చైర్మన్ వెల్లడించారు. భారత్ మాలా ప్రాజెక్టు కింద పోర్టు జాతీయ రహదారుల సంస్థలు సంయుక్తంగా 1054 కోట్ల రూపాయలతో రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు చైర్మన్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో రైల్వే డీఆర్ ఎం అనూప్ కుమార్, పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె, స్టీమ్ షిప్ ఏజెంట్స్ అసోసియేషన్ సెక్రెటరి హనుమంతరావు, వివిధ వాణిజ్య విభాగాల ప్రతినిధులు పోర్టు ఉన్నతాధికారులు, పోర్టు ట్రాఫిక్ విభాగం అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణా డెల్టాకు సాగునీటిని విడుదల

డెల్టా పరిధిలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలు ఉన్నాయి. పులిచింతలలో పుష్కలంగా నీరు ఉండటంతో 35 టీఎంసీల సాగునీరు అందుబాటులోకి వచ్చింది. మరో రెండు రోజులలో ఏపీలో రుతు పవనాలు ప్రవేశించనున్నాయి. రుతు పవనాల రాకతో సాగునీటికి ఇబ్బంది ఉండదని రైతులు అంటున్నారు. ఇప్పటికే జూన్ ఒకటి నుంచి గోదావరి డెల్టా పరిధిలోనూ సాగునీటిని ప్రభుత్వం విడుదల చేసిన సంగతి తెలిసిందే. సాగునీటిని ముందుగా విడుదల చేయడంతో నవంబర్‌లో ఖరీఫ్ పూర్తి కానుంది. రెండో పంటని కూడా డిసెంబర్ నెలలోనే వేసుకునే అవకాశం ఉంది. కృష్ణా డెల్టాకి 155 టీఎంసీల సాగునీరు అవసరమవుతుందని సాగునీటి అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని స్థానిక కల్వరి అపోస్తోలిక్ చర్చ్ సంఘ కాపరి బిషప్ ఎం జాన్ పాల్ గ్లోరీ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విశాఖ గీతం హాస్పటల్ సౌజన్యంతో నిర్వ హించిన వైద్య శిబిరంనకు సుమారు 200 మంది రోగ గ్రస్తులు వచ్చి పరీక్షలు నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా వారికి బిపి, షుగర్, థైరాయిడ్, గైనిక్, ఈసీజీ, డెంటల్, మరియు కంటి పరీక్షలు నిర్వహించి వైద్యాధికారులు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతేకాక శస్త్రచికిత్సలు అవసరమైనవారికి శనివారం గీతం హాస్పటల్ లో మెరుగైన వైద్యం కోసం తరలిస్తున్నట్లు తెలిపారు.ఇందుకోసం ఉచితంగా బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని నిర్వాహకులు బిషప్ ఎం.జాన్‌పాల్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సబ్బవరం మండలం పాస్టర్ ఫెలోషిప్ నాయకులు పీవీజీ జాన్ సామ్యూల్, ఎం. డేనియల్, లివింగ్ష్టన్, సల్మాన్, మరియు పి.మాణిక్యరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ ఆర్గ నైజింగ్ సెక్రటరీ ఎం. అక్కబాబు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి ఎమ్మెల్యే చొరవతోనే సాధ్యమయింది

భీమునిపట్నం : స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస రావు చొరవతోనే జ్యూట్ మిల్ కార్మికులకు 90% మందికి డబ్బులు అందినట్లు చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లాలో అరుణ జ్యూట్ మిల్ కార్మికులకు అగ్రి మెంట్ జరిగి సుమారు 2 సంవత్సరాలు కావస్తున్నా ఆ కార్మికుల బకాయిలు ఇంకా చెల్లించడం లేదనీ తెలిపారు. అంతేకాకుండా కార్మికుల సోమ్ము ప్రావిడెంట్ ఫండ్ కూడా యాజమాన్యంచెల్లించడం లేదనీ చెప్పారు. 30/ పర్సెంట్ కూడా ఇంత వరకు విజయనగరం కార్మికులకు చెల్లింపులు జరగలేదనీ అన్నారు. అరుణాజ్యూట్ మిల్ ఎండి కొత్త వెంకట రావు పై ఆ ప్రాంత ఎమ్మెల్యే స్పందించడం లేదనీ చెప్పారు.



**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

| S.No | Tender Notice No. | No of Works | Value of Works | Tender Downloading | Closing Date | Cell No |
|---|---|---|---|---|---|---|
| 1 | T.N.No.14/2022-23/E.E-VI/DB, Dt:07-06-2022 | 27 Works | Rs.376.17 Lakhs | 09-06-2022 | 24-06-2022 | 8106532001 |
| 2 | T.N.No.13/2022/23/EE-V(B)/DB, Dt:10-06-2022 | 8 Nos | Rs.114.44 Lakhs | 11-06-2022 | 27-06-2022 | 9948882588 |
| 3 | SH.T.N.No.18/2022-23/EE-II(Works)/DB, Dt:10-06-2022 | 01 Work | Rs.11,56,390.00 | 10-06-2022 | 13-06-2022 | 9948525297 |
| 4 | T.N.No.03/2022-23/SE(W-I)/EE-I(BML)/DB, Dt:07-06-2022 | 2 Works | Rs.9754871/- | 08-06-2022 | 22-06-2022 | 9948525297 |

Note: Further details at http://www.tender.apeprocurement.gov.in For Commissioner


# మహిళల ఆర్థికాభివృద్ధే జగనన్న ధ్యేయం



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం జగన్ మోహన్ రెడ్డి ధ్యేయ మని ఎంపీపీ కోనా సంధ్య బుజ్జి అన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవన్ లో గ్రామ ఐక్యత సంఘాలకు రుణ సదుపాయ చెక్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎమ్మెల్యే యు.వి రమణమూర్తి రాజు సహ కారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో కో ఆప్షన్ జడ్పీటిసీ నర్మాల కుమార్, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు దేశంశెట్టి శంకర రావు, ఎంపీడీఓ నిర్మలాదేవి, ఏపీఎం పద్మ, వైసిపి నాయకులు తోట వెంకటేష్, గంగూలీ మహిళలు పాల్గొన్నారు.

# శ్రీసంపత్ విద్యానికేతన్ లో టెన్త్ లో టాపర్ విజయలక్ష్మి (551)

## ఎమ్మెల్యే అధీప్‌రాజ్ అభినందనలు



పరవాడ (విజయభాను న్యూస్) : ఇటీవలే రాష్ట్ర వ్యాప్తింగా విడుదలైన పదోతరగతి పరిక్షీ పలితాల్లో లంకెలపాలెంలో ఉన్న శ్రీ సంపత్ విద్యానికేతన్ స్కూల్ విజయ దుందుభిమోగించింది. స్కూల్ పస్ట్ గా వై.విజయలక్ష్మి 551మార్కెల్లో ఉత్తీర్ణత సాధించింది. పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిణి, విద్యార్థులును గురువారం స్దానిక శాసన సభ్యులు అన్నంరెడ్డి అధీప్ రాజ్ అభినందించారు.దీంట్లో బాగంగా స్కూల్ మొదటి స్దానంలో నిలిచిన వై.విజయలక్ష్మిని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పుష్పగుచ్చం అందజేసి దుశాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ విద్యారంగంలో వై .విజయలక్ష్మి ఉన్నత స్దాయికి ఎదుగాలానీ అకాక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంపత్ విద్యానికేతన్ ప్రిన్సిపాల్ అశాజ్యోతి తథితర్లు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారుల ఆశలు అడియాసలేనా

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : పేద ప్రజలకు ఆశలు చూపించి మోసం చేయడంలో వై సి పి ప్రభుత్వం అంత చాకచక్యం ఉన్న నాయకుడు ఆంధ్రప్రదేశ్ లో మరొకరు ఉండరని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు అన్నారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లాడుతూ. ప్రతీ ఏడాది జూన్, డిసెంబర్ నెలలో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక ఫించన్ మరియు రేషన్ కార్డులు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఎందుకు వెనుకడుగు వేశారని అన్నారు. జూన్ నెలలో కొత్తగా ఫింఛన్లు వస్తాయని ఎదురు చూసిన అర్హులైన లబ్ధిదారుల ఆశలు అడియాసలు అయ్యాయని గంటా నూకరాజు అన్నారు. ఇంకెన్నాళ్ళు పేద ప్రజలను మోసం చేస్తారని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వస్తే 3,000 రూపాయలు ఫించన్ ఇస్తామని చెప్పి మోసం చేశారని, జూన్, డిసెంబర్ నెలలో కొత్త ఫింఛన్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి పంగనామాలు పెట్టారని అన్నారు. ఉన్నవి ఏదో కారణం చెప్పి తొలగిస్తున్న ఈ ప్రభుత్వానికి కొత్త ఫింఛన్లు వస్తాయని ఎదురు చూస్తున్న పేద ప్రజలు ఈ విషయం కోసం మర్చిపోవ లసిందేనా..? అని అడిగారు. వైసిపీ అధికారం లోకి వచ్చిన ఈ మూడేళ్లలో ఇటు సామా న్యులు, అటు ఉద్యోగస్తులని తేడాలేకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. అధికారం లోకి వస్తే సీపీస్ రద్దు చేస్తా మని ఉపాధ్యా యులకు, ఏడాదికి రెండు సార్లు కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు ఇస్తామని పేద ప్రజలకు షాక్ లు మీద షాక్ లు ఇస్తున్నారని దుయ్యబట్టారు.

ఈ ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని గంటా నూకరాజు అన్నారు.

# ఐ.ఎమ్.యు. విద్యార్థులకు అభినందన



ములగాడ (విజయభాను న్యూస్ ): 2019 - 23 బ్యాచ్ కు చెందిన ఐ. ఎమ్. యు. బీటెక్ విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించి అభినందనలు అందుకున్నారు. జీవన నైపుణ్యాలపై శిక్షణ, ఆజాదీకా అమృత మహోత్సవ్, రక్తదానం, మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్, వివిధ సామాజిక అంశాలపై అధ్యయన పత్రాలను సమర్పించడం, అల్లూరి సీతారామరాజు వర్థంతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం, సాంస్కృతిక అంశాల ద్వారా సామాజిక చైతన్యం కలిగించే వర్క్ షాప్ నిర్వహించడం తదితర కార్యక్రమాలను చేపట్టి సామాజిక కార్యక్రమాల్లో తమ ఆసక్తిని చూపారు. ముఖ్యంగా, రక్తదాన శిబిరంలో, స్వచ్ఛభారత్ లో చేసిన సేవలు ప్రశంసలను పొందాయి. ఆదిత్య, సందీప్, వికాస్ ఖత్రు, సనురాగ్ సాహా, ఉజ్జ్వల్ సింగ్, బదరీ, శుభం చక్రబర్తీ, నందినీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వీటిని జాతీయ సేవా పథక జాతీయ అవార్డు గ్రహీత ఇ.పి.ఎస్. భాగ్య లక్ష్మి పర్యవేక్షించారు.

### డిగ్రీ పరీక్ష ఫలితాలులో శ్రీ కృష్ణ డిగ్రీ కళాశాల ప్రతిభ

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : తగరపువలసలో ఉన్న శ్రీ కృష్ణా డిగ్రీ కాలేజ్ ఆంధ్రా యూనివర్సిటీ విడుదల చేసిన తృతీయ సంవత్సర ఆరవ సెమిస్టరు పరీక్ష ఫలితాలలో ఎం. ఆదిలక్ష్మి కు 10 పాయింట్లు కు గాను 9.72, పి. అనిత 10 పాయింట్లు కు గాను 9.44, బి. కృష్ణ కార్తీక్ కు 9.44 మార్కులు వచ్చాయనీ ప్రిన్సిపాల్ జె.సతీష్ కుమార్ తెలిపారు. అంతే కాకుండా 9పాయింట్లు కు పైగా 30 మందికి, 8 పాయింట్లుకు పైగా 60 మంది సాధించి ఆంధ్రాయూనివర్సిటీ లో 96 శాతం ఉత్తీర్ణత సాధించారనీ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను శ్రీ కృష్ణా డిగ్రీ కళాశాల చైర్మన్ బి. నరసింగరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కె. చిట్టిరెడ్డి, అధ్యాపకులు ఐ. రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాలంలో ఓటీటీ వినోదాన్ని పంచుతుంది

## - ఈస్ట్ వెస్ట్ ఎంటర్ ప్రినర్ అమెజాన్ అధికారిక వెండర్ రాజీవ్




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అంతర్జాలంలో ఓవర్ ది టాప్ (ఓటీటీ) ఫ్లాట్ ఫామ్ వినోదాన్ని పంచుతుందని ఈస్ట్ వెస్ట్ ఎంటర్ ప్రినర్ అమెజాన్ అధికారిక వెండర్ రాజీవ్ అన్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో చిత్రశాల ఓటీటీ పోస్టర్ ను ముఖ్య అతిధిగా ఆయన హాజరై విడుదల చేశారు. వెండితెర, బుల్లితెర దీటుగా ఆదరణ చురగొంటున్న ఓటీటీ ఫ్లాట్ ఫామ్ లోకి మరింత మంది సినీ నిర్మాతలు దర్శకులు, నటి నటులు సిద్ధమవుతున్నారన్నారు. దీనిలో సినిమాలు, వెబ్ సిరీస్, టీవీ, కార్యక్రమాలు, సెలబ్రిటీ షోలు ప్రసారం చేస్తారని, ఓటీటీలో వినియోగదారులు ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఏ కార్యక్రమం కావాలంటే అది చూడవచ్చన్నారు. చిత్రశాల ఓటీటీ 200ఫీచర్ లతో పూర్తిగా తెలుగు కంటెంట్ ఎంటర్టైనర్ అన్నారు. విశాఖ వేదికగా దీని ప్రారంభించడం అభినందనీయమన్నారు. చిత్రశాల ఓటీటీ సీఈవో గోపీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చిత్ర పరిశ్రమమంత ఓటీటీ వైపే మొగ్గు చూపుతోందన్నారు. సినిమాలు, వెబ్ సిరీస్ లు, టాక్ షోలు ఇలా అన్నిటికీ ప్రస్తుతం అనువైన వేదిక ఓటీటీ ఫ్లాట్ ఫామ్ లే అని, ఆధునిక సమాచార సాంకేతిక విప్లవం అరచేతి లోకి తీసుకు వచ్చిన ఈ వేదిక ప్రస్తుతం వినోద రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు.

విశాఖలో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఇక్కడున్న నిర్మాతలు, దర్శకులు, నటీనటులకు తమ చిత్రాలను, వెబ్ సిరీస్ ల విడుదల చిత్రశాల ఓటీటీ ద్వారా విడుదల చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు www.chirashala.world, 99120 78584 నంబరు లకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ పీవీవీ సుబ్రహ్మణ్యం, మేనేజింగ్ డైరెక్టర్ పీటీడీ ప్రసాద్ మూర్తి, ఆపరేషనల్ మేనేజర్ పీహెచ్వీ కృష్ణమోహన్ బోర్డు డైరెక్టర్ బి.సతీష్, ఎస్ఎఫెక్స్ అధినేత స్టుడియో శ్యామ్, ఏపీ మా అధ్యక్షుడు ఎం. కృష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



**IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.NO.536/2019**

Between:
**Padala Kaniki Reddy** ...Plaintiff
And:
**Vaddadi Subrahmanyam and others** ...Defendants

**NOTICE**

To
**Godugula Kanakaraju,**
**S/o Venkatarao,**
**D.No.27-20-2/2, 19th ward,**
**Back road of Satyanarayana Theatre,**
**Visakhapatnam.** ... 2nd Defendant

Please take notice that the above named Plaintiff has instituted the above suit against the Defendants for recovery of an amount of **Rs.2,27,900/-** with subsequent interest and costs and other reliefs. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **Dt.20-06-2022 at 10.30A.M.** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the court.

**A.V.V.E.RADHA KRISHNA**
**& S.SASIKALA**
**Advocates,**
**Visakhapatnam-16.**
**CELL No.9866241669**

**IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A.NO.200/2019 IN O.S.NO.536/2019**

Between:
**Padala Kaniki Reddy** ...Petitioner/Plaintiff
And:
**Vaddadi Subrahmanyam and others** ...Respondents/Defendants

**NOTICE**

To
**Godugula Kanakaraju,**
**S/o Venkatarao,**
**D.No.27-20-2/2, 19th ward,**
**Back road of Satyanarayana Theatre,**
**Visakhapatnam.** ... 2nd Respondent / 2nd Defendant

Please take notice that the above named Petitioner/Plaintiff has filed the above I.A.NO.200/2019 against the Respondents /Defendants to bring on record the respondents 3 to 6 as legal representatives of the deceased 1 st Respondent/ 1 st Defendant.You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **Dt.20-06-2022 at 10.30A.M.** for your appearance, in default of your appearance on that day the above matter will be heard and determined in your absence basing on the material available in the court.

**A.V.V.E.RADHA KRISHNA**
**& S.SASIKALA**
**Advocates,**
**Visakhapatnam-16.**
**CELL No.9866241669**

**IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**I.P. 36/2021**

Between :
Erothi Nirmal & Another …Petitioners
And
Sri S.Siva & 22 others …Respondents

**NOTICE**

To,
**R-3 :K. Krishna,** aged 40 years, SL 1 GF Block No.1, JNURM Colony, Gnanapuram, Visakhapatnam.
**R-5 : S.Martha,** W/o. Devanand, aged 55 years, C/o. S. Vimala, D.No.34-4-59, Vadichrla Veedhi, Gnanapuram, Visakhapatnam.
**R-6 : Sudha,** W/o. Ganesh Raju, aged 50 years, D.No.38-35-12/23, Rana Pratap Nagar, Marripalem, Visakhapatnam.
**R-14 : Vadamadula Kusuma,** W/o. Satish, aged 55 years D.No.34-4-16/1, Rasaveedhi, Gnanapuram, Visakhapatnam.
**R-18 : T. Prameela,** aged 45 years, D.No.34-9-36, Rasaveedhi, Gnanapuram, Visakhapatnam.
**R-19 : Nandigama Lakshmi,** W/o. Late Chayapathi Rao, aged 65 years,D.No.34-4-7/1, Vadicherla Veedhi, Gnanapuram, Visakhapatnam.

Notice is hereby given that the above named petitioners filed the above I.P. against the respondents, before the Hon'ble Court named above to declare them as an insolvent persons. The said petition stands posted to **14-06-2022** before the above said Court for substitute service of notice to you by way of publication.Therefore, you are hereby directed to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **14-06-2022 at 10:30 A.M** in the above Court, failing which the matter will be heard and determined in your absence.

**S.K.S.K.SARMA**
Advocate
Visakhapatnam.
**Cell: 9849230073.**


# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి

## రూ.1,00,116/-విరాళం




అన్నవరం : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం యు.జె.పురం గ్రామానికి చెందిన ఎన్.యస్.ఆర్.యస్.పి.కుమార్ రూ.1,00,116/- విరాళమును దేవస్థానం సూపరింటెండెంట్ రమణ కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో ఆగష్టు 6వ తేదీన ఎన్.యస్.ఆర్. యస్.పి.కుమార్ పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను సుపరింటెండెంట్ రమణ అభినందించారు.

# విజయభాను

## సంపాదకీయం

### జగం మారుతున్నది జనానికి చెప్పండి

దేశంలో ఒక రకమైన సంధి దశలో కీలకమైన ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చిన నాటి ప్రధాని పీవీ నరసింహారావు.. ఆ ఫలితాలు ప్రజలకు మేలు చేయాలని ఆశించారు. స్వేచ్ఛాయుత ఆర్థిక విధానాల ద్వారా దేశంలో ఏం మార్పులు వస్తాయనేది ప్రజలకు వివరంగా అర్థం కావాలని కోరుకున్నారు. అందుకు ప్రభుత్వ యంత్రాంగానికి తోడు ప్రజా సంబంధాల రంగం తోడ్పాటు ఎంతో ముఖ్యమని అభిప్రాయపడ్డారు. 1992 నవంబర్ 13న న్యూఢిల్లీలో జరిగిన 15వ అఖిల భారత ప్రజా సంబంధాల సదస్సులో తన భావాలను పంచుకున్నారు. ఆ ప్రసంగానికి తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ సంయుక్త సంచాలకుడు కన్నెకంటి వెంకటరమణ సంక్షిప్త అనువాదమిది.

ప్రజాసంబంధాల రంగంలో అపార అనుభవం కలిగిన మీ అందరి మధ్యకు వచ్చి నేను చెప్పదలచుకున్న విషయం ఒకటుంది. ఒక విషయాన్ని ప్రజల మనసుల్లోకి చొచ్చుకుపోయేలా చేసి, వాళ్ల నమ్మకాన్ని ప్రభావితం చేసే శక్తి మీకుంది. మీ సామర్థ్యాలకు, నైపుణ్యాలకు ఉన్న శక్తి అది. ఇప్పుడు నేను ఈ దేశానికి ఏది అవసరమో, ఈ ప్రపంచానికి ఏది అవసరమో, దేనినైతే నేను పూర్తిగా విశ్వసించానో, ఈ దేశ ప్రజలు కూడా పూర్తిగా విశ్వసించగలరని నమ్ముతున్నా.. దానిని నేను అమ్ముతున్నాను. ఈ దేశంలో మనం ఇప్పుడు చేస్తున్న పని సరైన పని అని, ఆ పని చేయడానికి ఇదే తగిన సమయమనే విషయాన్ని అమ్ముతున్నాను. అదే నమ్మకంతో నేను ఇవ్వాళ మీ ముందుకు వచ్చాను. నేను ఏదైతే చెప్పలేకపోతానో, ప్రజలకు అర్థం చేయించలేకపోతానో ఆ విషయాలు ప్రజలకు అర్థం చేయించడంలో మీ అనుభవం చాలా అవసరమని ఆశించి మీ ముందుకువచ్చాను.

ఇప్పుడు మేం చేస్తున్న ఆలోచనలు, చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజలందరికి, ప్రపంచం మొత్తానికి అర్థమయ్యేలా చేయాలంటే ఇంకా చాలా చేయాలి. చాలా దూరం పయనించాలి. ఎన్నో దశాబ్దాలుగా మనం మాట్లాడుతున్న ఒక నూతన అంతర్జాతీయ సమాజం ఇవ్వాళ అందరికీ కనబడుతున్న ఒక వాస్తవం. తేడా ఏమిటంటే- సానుకూల వాతావరణం లేనప్పుడు మనం ఏదైతే మాట్లాడామో, దానినే మనం ఇప్పుడు సానుకూల వాతావరణంలో మాట్లాడాల్సి రావడం. ఇవ్వాళ, ప్రపంచం తన భాష మార్చుకున్నది. మనం దానిని మార్చాల్సిన పని లేదు. మనం ఎన్నో ఏళ్లుగా ఏదైతే మాట్లాడామో, అదే పరిభాషను ఇవ్వాళ మొత్తం ప్రపంచం మాట్లాడుతున్నది. ఒక్కసారి చరిత్రలోకి వెళ్లి చూడాలని అనుకుంటే- శతాబ్దాలు, శతాబ్దాల వెనక్కి చూడాలనుకుంటే - మనం మాట్లాడిన శాంతి, మనం మాట్లాడిన సహకారం, మనం మాట్లాడిన అహింస - ఇలాంటి పదాలన్నీ ఇవ్వాళ ఫ్యాషన్ పదాలుగా మారిపోయాయి.

ఇప్పుడు అందరూ మాట్లాడుతున్నది సహకారం, చర్చ. ఉత్తర దక్షిణ ధ్రువాల మధ్య సర్దుబాటు ధోరణి. సంపన్న, పేద వర్గాల మధ్య అంతరం తగ్గించడం. తమకు కావాల్సినదానికన్నా ఎక్కువ ఉన్నవాళ్లు, తమకు అవసరం ఉన్నదానికంటే కూడా తక్కువ ఉన్న వాళ్ల మధ్య అంతరం తగ్గించడంపై సర్దుబాటు: వినాశకర సాంకేతికత వినియోగంతో ప్రకృతిని దుర్వినియోగం చేసినవాళ్లు- ప్రకృతికి హాని కలిగించని పరిశుద్ధ సాంకేతికత ఆసరాగా ప్రకృతితో సహజీవనం చేసేవాళ్ల మధ్య సర్దుబాటు: వేల సంవత్సరాలుగా ప్రకృతితో కలిసి బతుకుతున్న వాళ్లున్నారుబీ ప్రకృతి నాశనం కాకుండా ఉండే పద్ధతులు, సానుకూల సాంకేతికత కోసం ఇలాంటివాళ్లు ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఇలాంటి సంధికాలంలో మనం ఇప్పుడున్నాం. ఇలాంటి అంశాలన్నిటికీ, ఘర్షణపూరిత వైఖరితో కాకుండా చర్చల ద్వారా పరిష్కారం వెతుక్కోవాల్సిన సమయం ఇది. ఇప్పుడు కావాల్సింది ఆలోచనల కలయిక. పొద్దనకా, రాత్రనకా ఆయా అంశాల మీద విభేదించేవాళ్లతో మాట్లాడుతూ, వాళ్లను ఒక అంగీకార వేదిక మీదకు తీసుకురావాల్సిన అవసరం ఇది. ఈ కొత్త పనిని ఇప్పుడు తలకెత్తుకోవాలి. ప్రజా సంబంధాల వ్యవహారాలను సంప్రదాయ ధోరణిలో చూసే వ్యక్తుల ఊహకు కూడా అందని రీతిలో కొత్త రకం ప్రజా సంబంధాలు దానికి అవసరం. దానికోసం, మీరు కొన్ని కొత్త విషయాలు నేర్చుకోవాల్సి రావచ్చు.

మీ అనుభవాన్ని మరింత మెరుగుపరచుకోవాల్సి రావచ్చు. ఈ రంగంలో మీరంతా కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తూ ఉన్నారు. ఇలా పనిచేస్తున్న క్రమంలో, మీలో కొంతమంది పాత తరం నిపుణులతో కూడా కలిసి పనిచేసి ఉండవచ్చు. ప్రజా సంబంధాల పనులు కొత్త పంథాలోకి వెళ్ళేటప్పుడు కొన్ని కొత్త నైపుణ్యాలు అవసరమవుతాయి. ప్రజలను ఒప్పించడానికి కొత్త పద్ధతులు అవసరమవుతాయి.



ప్రముఖ సినీ నటుడు,హిందూపురం ఏం.ఎల్.ఏ నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజును పురస్కరించుకొని బాలయ్య బాబు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన పశ్చిమ శాసనసభ్యులు గణబాబు. ఈ కార్యక్రమంలో స్థానిక 56వ కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, కార్తీక్ కుట్టి , పెంటకోట త్రినాధ్, జెజె కుమార్, సుధకర్, పైడిరాజు, సురేష్, రాజారెడ్డి, రాజు పాల్గొన్నారు.

## శ్రీ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న నగర మేయర్



మాధవధార (విజయభాను న్యూస్) : దైవానుగ్రహం సకల జనుల పై ఉండాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శుక్రవారము మేయర్ దంపతులు 5వ జోన్ 51 వ వార్డు పరిధి మాధవధార లోని శ్రీ భద్రాద్రి సీతారామాంజనేయ ఆలయ ప్రాంగణంలో శ్రీ పార్వతీ సమేత అమృత లింగేశ్వర స్వామి (స్పటిక లింగ శివాలయం) విగ్రహ ప్రతిష్ట లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆలయ కమిటీ ఎంత వైభవంగా స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టిందని, ఆలయ పూజారులు శాస్త్రం ప్రకారం పూజలు నిర్వహించాలని తెలిపారు. స్వామి అనుగ్రహం సకల జనుల పై ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి నాయకులు గొలగాని శ్రీనివాసరావు , పేడాడ రమణి కుమారి, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.



విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధి 34వ వార్డు, బౌడర్ రోడ్డు, శివాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన హెూటల్ ఎస్.కే.ఎం.ఎల్. గ్రాండ్ ను శుక్రవారం రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్, 33వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ పచ్చరపల్లి రాము, సీనియర్ నాయకులు నరసింహరెడ్డి, పోలవరపు ప్రసాద్, సూరివేటి శ్రీను, నీలబాబు, రమేష్, కోరిబిల్లి త్రినాధ్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### పరోపకారం ఇదం పుణ్యం

పరోపకార పుణ్యాయ
పాపాయ పరపీడనం అన్నది ఆర్యోక్తి
నిరంతరం అప్రమత్తతో
మెలగడమే అసలు విజయ రహస్యం
అజాగ్రత్త అపజయానికి సోపానం
పరోపకారమే లక్ష్యంగా బ్రతికే
మానవుడికి అమరత్వం సాధ్యం
రాళ్ళ దెబ్బలు తిన్నా
తియ్యని ఫలాలను అందించే చెట్లు
ఔషధం లాంటి కమ్మని
పాలను ఎల్లెడలా ఇచ్చే గోమాత
పరోపకార తత్వానికి
చక్కని నిదర్శనములు

కవిత రచన:
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి :ద్వాదశి రా.11.56; స్వాతి రా.11.15; ఉ.శే.వ.6.57వ; తె.వ.4.38ల — శనివారం 11-06-2022

a **మేషం** :మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు.b **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం.c **మిధునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం.d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి.e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చు కుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి.f **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యో గులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు.g **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం.h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు.i**ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి.j**మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది.L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

## పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కధలు



**భారత** దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

### సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం డేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# క్రియశిలా సభ్యతం నమోదు చేసుకున్న భీమా పత్రాలు కిట్స్ పంపిణీ

అల్లూరిసీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభానున్యూస్) : నియోజకవర్గం లోని జనసైనికులు వీరమహిళలకు,సమన్వయ కమిటీ సభ్యులకు, మండల అధ్యక్షులకు అలాగే పార్లమెంట్ కమిటీ సభ్యులకు శనివారం అరకు నియోజకవర్గ క్రియాశీలక సభ్యత్వం నమోదుకార్యక్రమం లో భాగంగా సభ్యత్వం చేసుకున్న జనసైనికులకు భీమా పత్రాల కిట్స్ పంపిణీ చేయటానికి రాష్ట్ర నాయకులు చేగొంటి సూర్య ప్రకాష్, అమిశెట్టి వాసు, అలాగే ఘంటసాల వెంకటలక్ష్మి అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా''వంపూరి గంగులయ్య విచ్చేయ నునటూ శ్రీరాములు శుక్రవారం విలేకరులకు తెలిపారు.

కాబట్టి ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలా జయప్రదం చేయాలని అధ్య క్షులు పవన్ కళ్యాణ్ సూచించారు. అందుకు గాను అందరూ విధిగా హాజరు కావా లని అరకు నియోజకవర్గ క్రియాశీలక వాలం టీర్స్, మరియు నాయకులు, జన సైనికులు, వీరమహిళల తరుపున ప్రకటన ద్వారా తెలియ గోరుచున్నా మన్నారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.1,00,000/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవ స్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పధకానికి...

తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం గ్రామానికి చెందిన గొలు గూరి.వెంకట రెడ్డి రూ.1,00,000/- విరాళమును దేవస్థానం సూపరింటెండెంట్ ఐ.వి.రామారావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో జూన్ 15వ తేదీన గొలుగూరి.వెంకట రెడ్డి పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.

ఈ సందర్భంగా దాతలను సుపరింటెండెంట్ రామారావు అభినందించారు.

# నేత్రపర్వంగా శ్రీ సత్యదేవుని కళ్యాణ మహొత్సవం



విశాఖపట్నం(విజయభానున్యూస్) : ఇసుక కొండపై వెలసిన శ్రీ సత్యన్నారాయణ స్వామి వారి దివ్య తిరు కల్యాణ మహొత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం నేత్రపర్వంగా జరిగాయి. శ్రీ స్వామి వారి కల్యాణ వేడుకలను ఈ నెల 9 నుండి 15వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు విశేష హొమ ములు, వైనతేయ ప్రతిష్ట,ఉదయం 9 నుండి సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు జరిపారు. ఉదయం 11గంటలకు ధ్వజారోహణం,రాత్రి 7గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణ మహొత్సవాన్ని వేదమంత్రాలు వాయిద్యాల మధ్య శోభాయమానంగా జరిపారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు నరసింహ మూర్తి ఆచార్యులు ఈ కళ్యాణ వేడుకలను నిర్వహించారు.ఇందుకు సంబం ధించి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో సత్యదేవుని కళ్యాణ వేడుకల్లో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# పేదలకు పాలు రొట్టెలు పంపిణీ



గాజువాక (విజయభాను న్యూస్):హిమాచల్ నగర్ గ్రామంలో సినీ హీరో యువరత్న నందమూరి బాలకృష్ణ 62 వ జన్మదినం సందర్భంగా విశాఖ జిల్లా టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి 200 మందికి పాలు, బ్రెడ్ లు పంపిణీ చేసారు. శుక్రవారం నిర్వ హించిన ఈ కార్యక్రమంలో 59 వ వార్డు ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి. శంకర్, ఉపాధ్యక్షులు డొంకనా. రాంబాబు ,విశాఖ వెస్ట్ తెలుగు యువత అధ్యక్షులు తోనంగి రాజకుమార్ , 60వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు ఊరుకుటి.హరియదవ్ , వార్డు టి ఎన్ టి యు సి అధ్యక్షులు ఊరుకుటి. మహేష్ ,దాము,అలిషా ,మహిళ నాయకులు పోట్నురీ. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డు వడ్లపూడి లో 5వరోజు గడప-గడప కు మన ప్రభుత్వము



గాజువాక (విజయభాను న్యూస్ ): 87 వ వార్డు వడ్లపూడి లో 5 వరోజు గడప-గడప కు మన ప్రభుత్వము కార్యక్రమం శుక్రవారం జరిగింది. 87వ వార్డు వడ్లపూడి గణేష్ నగర్ -2 సచివాలయం పరిధి కణితి కాలనీలో వైస్ కల్కి భగవాన్ గుడి ఏరియా వైశ్యాస్ వీధి లో ఈ సేవ ఏరియా ఏరియాలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ ఆ సమస్యలు వెంటనే ఆక్కడ ఉన్న సంబంధించిన అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే ప్రజల సమస్యలు పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైకాపా ఇంచార్జ్ కోమటి శ్రీనివాస రావు ప్రగడ వేణుబాబు,ముద్దపు దామోదర్ దుగ్గపు దానప్పలు బొడ్డ గోవింద్ బొండా గోవిందరాజులు చిత్రాడ. వెంకటరమణ, ప్రగడ శ్రీను కోమటి రమాదేవి, వడ్లపూడి ఈశ్వరావు, కోనేటి పారిపల్లి, శీరం పాపారావు, జెర్రిపోతుల ఈశ్వరావు, పూడి. ఆనంద్,గుడ్ల శివారెడ్డి, కణితి. అప్పలరాజు, వంద్రాసి సన్యాసిరావు,దాసరి రమణ, శీరపు కనకరాజు,,దేవర తాతారావు, పావడ శ్రీనివాస రావు, జొన్నకూటి విజయకుమార్, వంద్రాసి వెంకటరావు, కాండ్రేగుల కనక కర్ణం లక్ష్మి,గెద్దాడ పద్మ, వేముల వెంకన్న, చొప్ప శ్రీను, చట్టి రాము, వడ్లపూడి రాజు, కణితి నగేష్,సుందరమూర్తి,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు, జీవిఎంసి వాటర్, సానిటేషన్ సిబ్బంది,విద్యుత్, ద్వాక్రా ఆర్. పి లు, ఎ. యన్. యం లు, వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

# నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన సింహాచలం దేవస్థానం హై స్కూల్ విద్యార్థులు

## విద్యార్థులకు మెమొంటోలు బహూకరించిన ఈఓ సూర్య కళ







సింహాచలం (విజయభాను న్యూస్): సింహాచలం దేవస్థానం సంస్కృత ఉన్నత పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. దేవస్థానం ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ పాఠశాలలో లో ఎంతో మంది విద్యార్థులు విద్య నభ్యసించి అధ్యాపకుల గానూ ఇంజనీర్ల గానూ డాక్టర్ల గాను వివిధ సంస్థల ఉద్యోగులు అధికారులు గాను స్థిరపడి మంచి భవిష్యత్ బాటలో పయనిస్తున్నారు ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలల పోటీతత్వం పెరిగి సంస్కృత ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థులు సంఖ్య దశాబ్దాల కాలం నుండి తగ్గిపోతుంది అయినప్పటికిని ఉన్న విద్యార్థులతోనే పాఠశాల నడుపుతూ పాఠశాల వలన దేవస్థానానికి భారము అయినప్పటికిని విద్యార్థులను ఉన్నత శిఖరాలకు అందించే దిశగా అధికారులు ప్రోత్సాహం అందించడాన్ని గ్రామస్తులు ప్రశంసి స్తున్నారు ప్రస్తుతం పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకూ సుమారు 197 మంది విద్యార్థులపై ఉన్నప్పటికి వారిని మంచి క్రమశిక్షణ లో పెట్టి మంచి బోధన కల్పించి చి విద్యార్థులు మెరుగైన విద్యను అందించడంతోపాటు నేడు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే మంచి పేరు సంపాదించి పెట్టారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు కొనియాడారు పాఠశాలలో 501 మార్కులతో పి.కౌసల్య ప్రథమస్థానంలో ఉత్తీర్ణత సాధించారు టి.నమ్రత సిహెచ్.శ్రీకుమార్ ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాల కరెస్పాండంట్& కార్యనిర్వ హణాధికారి ఎం వి సూర్యకళ బిఎస్సి, బిల్ సహాయ కార్యనిర్వహణాధికారులు ఆనంద్ కుమార్ వై శ్రీనివాస రావు స్వామివారి మెమొంటో లను ఇచ్చి ప్రశంసిం చారు వారికి రానున్న రోజుల్లో మరింత మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నా మన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినం దించారు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన సాధించిన విద్యార్థులను తీర్చిదిద్దిన ప్రధానో పాధ్యా యులు తమ్మయ్య తదితర అధ్యాపకులను అభినందించారు.

# సీడ్స్ మహిళా కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : బ్రాండిక్స్ లో గల సీడ్స్ పరిశ్రమలో విషవాయువులు లీకై చికిత్స పొందుతున్న మహిళా కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని నెల రోజులు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళా కార్మికులను సిఐటియు నాయకులు పరామర్శించార . సంఘటన జరిగి వారం గడుస్తున్నా నేటికీ నివేదిక బయట పెట్టకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారు దీనివలన పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు ఆస్పత్రి పాలైన వారు ఆస్పత్రి నుంచి ఇంటికి వెళ్లి మళ్లీ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. తిరిగి మళ్ళీ హాస్పటల్కి వస్తున్నారు వీరికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రి పాలైన అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని నెల రోజులు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, గనిశెట్టి సత్య నారాయణ, నాయుడు , నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వాస్ ర్యాలీ కార్యక్రమానికి విచ్చేసిన ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు సుశాంత్‌కు ఘన సత్కారం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మోడీ ఎనిమిది సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వాస్ ర్యాలీ మరియు చౌపల్ బైఠక్ లో భాగంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయానికి ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు సుశాంత్ విచ్చేసారు.

ఈ సంద ర్భంగా ఆయనను బీజేపీ విశాఖ పట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మరియు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడూరు సంజీవ రావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్ వర్మ, బీజేపీ మోర్చా జిల్లా ఇంచార్జి సుబ్రహ్మణ్యం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చొక్కాకుల రాంబాబు, వర్రే లలిత, చొక్కాకుల జగదీశ్వరి, ఉత్తరాంధ్ర ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ కె విజయ్ బాబు, విజయ లక్ష్మి, కట్ట పద్మ, మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్, బాబి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : హిందూపూర్ సభ్యులు నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజును పురస్కరించుకొని భారీ బైక్ ర్యాలీ తో తగరపలస నుండి భీమిలి టి డి పి కార్యాలయం వరకు నిర్వ హించారు అలాగే పుట్టిన రోజు వేడుకలకు భీమిలి నియోజకవర్గం ఇన్ చార్జ్ కోరాడ రాజబాబు ముఖ్య అతిథిగా పాల్గొని టి డి పి కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో భీమిలి రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ డి ఎ ఎన్ రాజు మూడో డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఎక్స్ ఎం పి పి యరబాల అనిల్ ప్రసాద్ కృష్ణవేణి ఒకటవ డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు యూత్ అధ్యక్షులు గరే సదానంద అలాగే నందమూరి బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ

**- 54వార్డు లో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె.కె రాజు**



కంచరపాలెం (విజయభాను న్యూస్): గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వార్డు కంచరపాలెం-2 సచివాలయం 1086269 రెడ్డి కంచరపాలెం,సన్ రైస్ క్లబ్,వివేకానంద వీది,ప్రాంతాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 54వార్డు కార్పొరేటర్ చల్లా రజిని & ఈశ్వరరావు తో కలిసి పర్యటించారు.

ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఒక అద్భుతమైన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు గడపగడపకు వెళ్తున్నారని అన్నారు.

గత ప్రభుత్వం హయాంలో ఎన్నికల సమయంలోనే ప్రజా ప్రతినిధులు దర్శనమిచ్చే వారిని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన మూడేళ్లకే ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు.ఈ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు,వార్డు అధ్యక్షులు నీలి రవి,కె.పి రత్నాకర్,పైడి రమణ,రాష్ట్ర డైరెక్టర్లు,సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు,54వార్డు నాయకులు చిరంజీవి, సోమేష్,వి.శ్రీనివాస్,బాల,కె.రమణమ్మ,దిలీప్,ప్రభాకర్ రెడ్డి,దివాకర్ రెడ్డి,యస్.వి.యన్ రెడ్డి,ప్రసాద్,దేముడు తదితరులు పాల్గొన్నారు.



# విమర్శలే బాబు, లోకేష్‌ల అవ లక్షణాలు

***- గడపగడపకూ జగనన్న పథకాలు***

***-రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్***




పోలాకి (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక కువిమర్శలు చేయడానికి చంద్రబాబు, లోకేష్ లు అలవాటు పడిపోయారని, అవే వారి అవలక్షణాలని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, సీనియర్ శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శుక్రవారం పోలాకి మండలం మబుగాం పంచాయితీ లోని కత్తిరి వాని పేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్న వివరాలు తెలుసుకోవడానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వృద్ధులు, వితంతువులకు పింఛన్ల పంపిణీ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఒడి, జగనన్న చేయూత, రైతు భరోసా ఆర్థిక సహాయం గురించి ఇంటింట కలియతిరిగి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేశారని ఆయన గుర్తు చేశారు.

పథకాలు అందని వారిని, మధ్యలో నిలిచిపోయిన వారిని గుర్తించి అర్హులకు పథకాలు అందేలా అధికారులను కార్యక్రమంలో భాగస్వాములను చేస్తున్నామన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పరిపాలన తీసువచ్చిన ముఖ్యమంత్రి జగన్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలాకి జెడ్ పి టి సి డాక్టర్ ధర్మాస కృష్ణ చైతన్య, ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు, మబుగాం సర్పంచ్ పిట్ట దానమ్మ, స్థానిక పంచాయతీ మాజీ సర్పంచ్ ధర్మాన లక్ష్మణదాసు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతాడ ఉమా మహేశ్వరరావు, తాసిల్దార్ సింహాచలం, మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ల పేరుతో పబ్లిక్ స్థలాలు ఆక్రమణ

- చీప్ పబ్లిసిటీ కోసం చంద్రబాబు చిల్లర వేషాలు
- ఏపీకి అంతర్జాతీయ పెట్టుబడులు
- సత్ఫలితాలిచ్చిన దుబాయ్,దావోస్,జర్మనీల్లో రోడ్ షోలు
- భారీ పరిశ్రమలకు కేంద్రంగా శ్రీ సత్యసాయి జిల్లా
- ట్విట్టర్ లో ఎంపి(రాజ్యసభ) విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అన్న క్యాంటీన్స్ పేరుతో పబ్లిక్ స్థలాలు ఆక్రమించి రచ్చ చేయడం, డ్రామాలు వేయడం ఏంటి అని తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడుని వైఎస్ఆర్ సిపి ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.పలు అంశాలపై శుక్రవారం ఆయన ట్విట్టర్ లో స్పందించారు. తెలుగుదేశం పార్టీకి ప్రజలకు సేవ చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్దె భవనాల్లో అన్న క్యాంటీన్స్ పెట్టుకోవాలని సూచించారు. రోడ్లు మీద మీ ఇష్టానికి ఎక్కడపడితే అక్కడ టెంట్లు వేస్తామంటే ఎలా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు మీ చీప్ పబ్లిసిటీ కోసం చిల్లర వేషాలు వేయవద్దు ఆయన హెచ్చరించారు.

పెట్టుబడుల ఆకర్షణకు జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న అంతర్జాతీయ రోడ్‌షోలు సత్ఫలితాలిస్తున్నాయని చెప్పారు. దుబాయ్ ఎక్స్‌పో ద్వారా అమెరికాకు చెందిన మల్క్ హెూల్డింగ్స్ రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొచ్చిందని వెల్లడించారు. దావోస్ సదస్సులో రూ.1.26 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్ర ప్రభుత్వం ఆకర్షించగలిగిందని పేర్కొన్నారు. తాజాగా జర్మనీ హాన్‌ఓవర్ మెస్సే ట్రేడ్ ఫెయిర్‌లోనూ జర్మనీ, ఇజ్రాయిల్‌లకు చెందిన కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులపై ఆసక్తి చూపిస్తున్నాయని చెప్పారు.

భారీ పరిశ్రమలకు శ్రీసత్యసాయి జిల్లా కేంద్ర బిందువుగా మారిందని చెప్పారు. ఇప్పటికే కియా కార్ల పరిశ్రమతోపాటు అనేక అనుబంధ రంగ సంస్థలు ఏర్పాటయ్యాయని ఆయన గుర్తు చేశారు. మరోవైపు సోమందేపల్లి మండలం గుడిపల్లిలో ఎలక్ట్రిక్ బస్సుల బాడీ తయారీ యూనిట్ నెలకొల్పేందుకు 'వీర వాహన ఉద్యోగ్ ప్రైవేట్ లిమిటెడ్' శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. దాదాపు రూ.600 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన అన్నారు.

# ఈ నెల 15వ తేదిన జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు

***- ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎం. విజయ కుమార్***

విశాఖపట్నం : ఈ నెల 15వ తేదిన జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతాయని ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎం. విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

15వ తేది ఉదయం 10.00 గంటల నుండి రెండవ స్థాయి సంఘ సమావేశం, ఉదయం 11.00 గంటలకు నాలుగవ స్థాయి సంఘం, సాయంత్రం 4.00 గంటలకు ఏడవ స్థాయి సంఘం, సాయంత్రం 5.00 గంటలకు ఒకటవ స్థాయి సంఘం సమావేశం జరుగునని అన్నారు. అదే రోజు మధ్యాహ్నం 2.00 గంటలకు గౌరవ చైర్ పర్సన్ వారి ఛాంబర్ వద్ద గల వీడియో కాన్ఫరెన్సు హాలు నందు మూడవ స్థాయి సంఘం, మధ్యాహ్నం 12.00 గంటలకు ఐదవ స్థాయి సంఘం, మధ్యాహ్నం 3.00 గంటలకు ఆరవ స్థాయి సంఘం సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు.

# గ్రేటర్ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టండి

**ఉపముఖ్యమంత్రి, బూడి ముత్యాల నాయుడు**




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జివిఎంసి పరిధిలో ఉన్న అన్ని వార్డుల్లో రోడ్లు ఇతర అభివృద్ధి పనుల కోసం కార్పొరేటర్లు సూచనలు, సలహాలు మేరకు పనులు చేపట్టడం జరుగుతుందని ఉపముఖ్యమంత్రి, బూడి ముత్యాల నాయుడు అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జివిఎంసి పరిధిలో అన్ని వార్డుల్లో మొత్తం 6900 గుంతలు రోడ్ల పై గుర్తించడం జరిగిందని, అందులో సుమారు 3200 గుంతలు రూ. 9 కోట్ల ఖర్చుతో పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులు జూలై 15 నాటికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అదే విధంగా ఒక్కో వార్డ్ కార్పొరేటర్ కు ఒక కోటి 50 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని, వారు వార్డుల్లో రోడ్డు మరమ్మతులు, ఇతర అభివృద్ధి పనులను ఈ నిధులను వినియోగించి, సెప్టెంబర్ నెలాఖరుకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్దే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ లక్ష్మీషా పాల్గొన్నారు.

# రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్ ను పరిశుభ్రంగా ఉంచాలి

***- జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లిఖార్జున***



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్ ని నిబందనలకు అనుగుణంగా పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. శు క్రవారం సాయంత్రం ఉడా కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్ ను ఎటువంటి లోపాలు లేకుండా సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. బ్లూ ఫ్లాగ్ బీచ్ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించ రాదని అధికారులకు తెలియజేశారు. బ్లూ ఫ్లాగ్ బీచ్ కి సంబంధించి నిబంధనలు పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టూరిజం రీజనల్ డైరక్టరు కె.రమణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి పూర్ణిమదేవి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి , పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దైవారాధనలో రాగి పాత్ర



ఈ రోజుల్లో కూడా పూజాది కార్యక్రమాలకి వెండి, బంగారు పాత్రలు ఉపయోగించే వారు లేకపోలేదు. అయితే ఒకప్పటికంటే ఇప్పుడు అలాంటివారి సంఖ్య తగ్గిందనే చెప్పాలి. ఇక మధ్యతరగతి వారు కూడా ఇత్తడి - రాగి పాత్రలను వాడటం చాలావరకు తగ్గించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎవరి ఇంట్లో చూసినా స్టీలు పాత్రలే దర్శనమిస్తున్నాయి. పూజకి ఉపయోగించే అన్ని రకాల పాత్రలు నేడు స్టీలులోనే కనిపిస్తున్నాయి. నగిషీ కారణంగా స్టీలు ... ఇనుము అనే భావన కలగనీయదు. ఈ కారణంగానే దీని వాడకం అంతకంతకూ పెరుగుతూపోతోంది.అయితే ఇటు ఆరోగ్యపరంగాను ... అటు ఆధ్యాత్మిక పరంగాను స్టీలు పాత్రలను వాడకూడదని శాస్త్రం చెబుతోంది.

**పూజలకు స్టీల్ పనికిరాదు:**

స్తోమత వుంటే వెండి - బంగారం, లేదంటే ఇత్తడి - రాగి పాత్రలను వాడటమే అన్ని విధాలా మంచిదని చెబుతోంది. స్టీలు ( ఇనుము) శని సంబంధమైన లోహం కనుక, దానికి బదులుగా ఇతరలోహాలతో చేసిన పాత్రలను మాత్రమే పూజకు వాడాలనీ, అప్పుడే ఎలాంటి దోషాలు లేని పరిపూర్ణమైన ఫలితాలను పొందవచ్చని స్పష్టం చేస్తోంది.

**రాగితో ఆరోగ్యం బోలెడు:**

గతంలో రాగి చెంబు, రాగి బిందె, రాగి గ్లాసు, రాగి ప్లేటు ఇలా ఎక్కువగా రాగి వస్తువులనే వాడే వారు. కాని నేడు ఫ్యాషన్ ఎక్కువయ్యి ప్లాస్టిక్ వచ్చిపడింది. దాంతో రాగి పాత్రల వాడకం బాగా తగ్గిపోయింది. నీళ్ళు తాగాలంటే ప్లాస్టిక్ బాటిల్స్, లంచ్ బాక్సులు కూడా ప్లాస్టికే. నేటి ఇళ్ళు మొత్తం ప్లాస్టిక్ సామానుల మయమైపోయాయి. అయితే రాగి పాత్రలు వాడడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

రాగిలో యాంటి బ్యాక్టిరియల్ నేచర్ ఉంటుంది. రాగితో చేసిన పాత్రలలో సూక్ష్మ క్రిములు చేరే అవకాశం ఉండదు. కాబట్టి ఇందులో నిల్వచేసే పదార్థాలు చెడిపోయే అవకాశాలు చాలా తక్కువ.

మనకి వచ్చే చాలా రోగాలకి నీటి కాలుష్యం ముఖ్యమైన కారణం. రాగి పాత్రలలో నీళ్ళు ఉంచితే అందులో క్రిములు చేరే అవకాశం చాలా అరుదు. అందుకే పాత రోజుల్లో రాగి బిందెలు వాడేవారు.

చెవులు కుట్టినప్పుడు కూడా చిన్న పిల్లలకి కొన్ని చోట్ల మొదటిసారి రాగి తీగలు చుడతారు. ఎందుకంటే పుండు పడకుండా ఉండటానికి. రాగికి వున్న ఆంటి బ్యాక్టీరియల్ లక్షణం పిల్లలకు ఆ ప్రమాదం రాకుండా చేస్తుంది.

గతంలో నీళ్ళు వేడి చేసుకోవడానికి రాగితో చేసిన బాయిలర్లు వాడే వాళ్ళు. ఇందులో వేడి చేసిన నీరు వాడడం వల్ల చర్మ సంబంధిత రోగాలు కూడా తగ్గేవని రుజువు చెయ్యబడ్డాయి.

రాగి చెంబులో రాత్రి నీరు వుంచి పగలు నిద్ర లేవగానే తాగితే చాలా చాలా మంచిది. అలా తాగితే కడు పులో వున్న చెడు అంతా మూత్రం ద్వారా బయటకి వచ్చేస్తుందట. ఈ అలవాటు వల్ల గ్యాస్, కిడ్నీ, లివర్ సమస్యలు కూడా తగ్గిపోతాయి.

బ్రిటిష్‌కి చెందిన ఒక యూనివర్సిటీ వాళ్ళు కూడా రాగిపాత్రలలో ఉంచిన నీటిపై పరిశోధన జరిపి పైన పేర్కొన్న విషయాలు నిజమని నిరూపించారు.

**పరగడుపున రాగి పాత్రలో నీళ్లు:**

రాత్రి రాగి చెంబులో మంచి నీళ్ళు వుంచి పరగడుపున తాగితే హాయిగా జీవించవచ్చు. రాత్రి నిద్ర పోయేముందు అర లీటర్ నుండి లీటర్ ఉండే రాగి చెంబు నిండా మంచినీళ్ళు పోసి మంచం పక్కనే పెట్టుకోవాలి ఉదయం నిద్ర లేచి లేవగానే రెండు సార్లు పుక్కిలించి ఊసి ఆ రాగి చెంబులోని నీళ్ల తాగాలి . దీనివల్ల 15 నిమిషాల నుండి అర గంటలోపు సుఖ విరోచనం అవుతుంది. గ్యాస్, కడుపుబ్బరము, కడుపులో మంట, మలబద్ధకం, తేపులు, మొదలైన బాధలన్నీ ఈ అలవాటుతో ఎటువంటి ఔషదాలు వాడే పని లేకుండా పూర్తిగా తగ్గిపోతాయి. మలబద్ధకం అనేది అన్ని వ్యాధుల్ని కలిగించడానికి మూలకారణం కాబట్టి ఈ అలవాటు తో మలబద్ధకం నివారించుకుంటే హాయిగా జీవించవచ్చు.

# ఈ అవగాహన అత్యవసరమే..!



మీరు మిత్రుడితో కలిసి మాట్లాడుకుంటూ రోడ్డుమీద నడుస్తున్నారు. అకస్మాత్తుగా అతడు స్పృహ తప్పాడు... ఏం చెయ్యాలి? ఇంట్లో ఒక్కసారిగా తాతయ్య మాటల్లో తడబాటు కనిపించింది... ఎందుకని? ఆ మార్పు ప్రమాదకరమా? రోడ్డు మీద వెళ్తున్నపుడు అకస్మాత్తుగా ఒకరు ఫిట్స్‌తో పడిపోయారు... మనం ఏదైనా సాయం చెయ్యగలమా? ఎప్పుడూ లేనిది కడుపు పై భాగంలో నొప్పి అసిడిటి కావచ్చని అనుకుంటాము... అది నిజంగా అసిడిటినే అయి ఉంటుందా..? లేక మరేదైనా ప్రమాదకరక స్థితి కాదు కదా? ఇలాంటి వన్నీ ఒక్కోసారి అత్యవసర పరిస్థితులకు దారి తియ్యవచ్చు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితులను గుర్తించడం.., సమయానికి స్పందించడం... గురించిన వివరాలు

అత్యవసర పరిస్థితి చెప్పి రాదు; అది ఎప్పుడైనా ఎదురు కావచ్చు. ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎవరికైనా ఏర్పడనూ వచ్చు. అలాంటి స్థితిని ఎదుర్కోవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి. అది మనతో ఉన్న వారు అకస్మాత్తుగా స్పృహ తప్పటం, ఎవరికైనా షాక్ కొట్టడం, ఎవరైనా పై నుంచి కింద పడిపోవడం, ఎప్పుడూ లేని విధంగా కడుపులో నొప్పి రావడం, ఇంట్లో ఎవరికైనా స్ట్రోక్ రావడం, రోడ్డు మీద ఎవరికైనా ఫిట్స్ రావడం ఇలా అత్యవసర స్థితి ఎప్పుడైనా ఏరూపంలోనైనా ఎదురు కావచ్చు. అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు ఎలా స్పందించాలనే విషయాల గురించి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి.

**స్పృహ తప్పితే...**

అనుకోకుండా మన వెంట ఉన్న వారు స్పృహ తప్పి పడిపోతే ముందుగా మనకు చాలా కంగారు కలుగుతుంది. ఏం చెయ్యాలో తోచదు. అయ్యో...అయ్యో... అనడం మినహా వెంటనే కర్తవ్యం బోధపడదు. అయితే స్పృహ తప్పిన వారిని ప్రమాదం నుంచి బయట పడెయ్యాలంటే అన్నింటికంటే ముందుగా మనం అలా కంగారు పడకుండా ఉండడం అవసరం. ఒకవేళ కంగారు పడినా వెంటనే సర్దుకోవాలి. పడిపోయిన వారిని గట్టిగా కుదిపి లేపి చూడాలి. గట్టిగా వారి పేరు పెట్టి పిలవాలి. ఒకవేళ వారు స్పందించగలిగితే అది ఒకింత మేలైన స్థితిగా భావించవచ్చు. ఎలాంటి స్పందన లేకపోయినట్టయితే సాయం కోసం ఎవరినైనా అభ్యర్థించడం మంచిది.

గొంతు కింద చెయ్యి పెట్టి అక్కడ కొట్టుకునే నాడిని పరీక్షించి చూడాలి. ఇక్కడ కొట్టుకునే నాడిని కెరొటెడ్ పల్స్ అంటారు. అక్కడి నాడీ స్పందన కనిపించకపోతే వెంటనే కార్డియోపల్మనరీ రీ సజిటేషన్(సీపీఆర్) అనే ప్రథమ చికిత్స చెయ్యాలి. ఇందులో భాగంగా ఒకచేతి మీద మరో చేతిని ఉంచి బాధితుడి ఛాతి మధ్య భాగంలో బలంగా ఒత్తిడి కలిగించాలి. ఈ ఒత్తిడి ఎంత బలంగా ఉండాలంటే లోపలికి ఛాతిని ఒత్తినపుడు అది దాదాపు రెండు అంగుళాల మేర లోపలికి వెళ్లాలి. అలా 30 సార్లు ఒత్తిడి కలిగించిన తర్వాత బాధితుడి ముక్కు మూసేసి నోటిని నోటితో మూసేసి బలంగా రెండు సార్లు ఊపిరి తిత్తులలలోకి గాలి ఊదాలి. ఇలా వంద సార్ల వరకు ఒత్తిడి కలిగించాలి. గాలి ఊదాలి. ఇది 30:2 నిష్పత్తిలో ఉండాలి. అంటే 30 సార్లు ఒత్తిడి కలిగించి 2 సార్లు గాలి ఊదాలి. ఇలా 5 నిమిషాలు చేసి తిరిగి సీపీఆర్ కొనసాగించాలి. నాడి తిరిగి కొట్టుకోవడం మొదలు పెట్టే వరకు ఈ చికిత్స కొనసాగించాలి. ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫ్యూజర్ ఉపయోగిం చవచ్చు. ఇది ఆ సమయంలో షాక్ అవసరమా కాదా అనేది కూడా నిర్ణయిస్తుంది. దీనిలో మూడు బటన్స్ ఉంటాయి. మొదటిది ప్యాడ్స్‌ను బాధితులకు అమర్చడానికి, రెండోది హృదయస్పందనను విశ్లేషించడానికి, మూడోది షాక్ అవసరమా కాదా నిర్ణయించడానికి ఉపయోగపడతాయి. దీనిని ఎవరైనా ఉపయోగించవచ్చు. నిజానికి ఇది అన్ని పబ్లిక్ ప్లేస్‌లలో అందుబాటులో ఉండాలి. **మూర్ఛ** మూర్ఛతో బాధపడేవారిని చూసినపుడు చాలా భయం కలుగుతుంది. ఎలా స్పందించాలో కూడా అర్థం కాదు. అందరూ ఒకరకమైన ఆందోళనతో చుట్టూ చేరతారు. కొంత మంది కాస్త ధైర్యం చేసి వారి చేతికి ఏ ఇనుప వస్తువునో, తాళం చేతుల గుత్తినో అందించేందుకు ప్రయత్నం చేస్తారు. అయితే దీనితో పెద్దగా ప్రయోజనం లేదనేది నిపుణుల మాట. ఎవరికైనా మూర్ఛ వచ్చినపుడు కొన్ని ప్రత్యేకమైన జాగ్రత్తలు పాటించడం వల్ల రోగికి కొంత ఉపశమనం కలిగించిన వారిమవుతాము.

-మూర్ఛ వచ్చిన వారి చుట్టూ గుంపు కట్ట కూడదు.

-వారిని ఒడిసి పట్టుకునే ప్రయత్నం కూడా చెయ్యొద్దు,

# సీజన్‌లో వేధించే జలుబు



వర్షాకాలంలో బాగా వేధించే సమస్య జలుబు, దగ్గు. ఏ వయసువారైనా వీటి బారిన పడకతప్పదు. ముఖ్యంగా వీటి కారణంగా పిల్లలు చాలా ఇబ్బంది పడతారు.దాదాపు రెండు వందల వైరస్‌లు కారణం. ఇన్నింటిలో ఏ ఒక్క వైరస్ వల్ల అయినా జలుబు రావచ్చు. అందుకని జలుబుకు సరైన మందు కనిపెట్టలేకపోయారు. విసిగించే జలుబు వల్ల మేలే ఎక్కువ ఉంది. వైరస్ శరీరంలోకి వెళ్లాక మనలోని వ్యాధి నిరోధక శక్తి వల్ల దానితో పోరాడటానికి యాంటీబాడీస్ తయారవుతాయి. ఇవి వ్యాధిని ఎదుర్కోవడానికి కావలసిన శక్తిని ఇస్తాయి. అందుకని జలుబు గురించి దిగులు చెందాల్సిన అవసరం లేదు. సాధారణంగా పుట్టిన నెల రోజుల వయసు నుంచే పిల్లలకు జలుబు రావడం మొదలవుతుంటుంది. మందులు వాడినా వాడకపోయినా ఏడు రోజుల్లో తగ్గిపోయే జలుబుకు ఎన్నో ఇతర కారణాలు ఉన్నాయి...

ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి: జలుబు ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. పెద్దవాళ్లకు జలుబు ఉండి, పిల్లలకు దగ్గరగా లేదంటే వారి మీదనే దగ్గడం, తుమ్మడం చేస్తే వెంటనే అది పిల్లలకు వస్తుంది. వైరస్‌తో పాటు శుభ్రత లోపించడం దుమ్ము వల్ల కూడా జలుబు వస్తుంటుంది.

**ముక్కులో, గొంతులో** : ముక్కులో అడినాయిడ్స్, గొంతులో టాన్సిల్స్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు పిల్లలకు జలుబు ఎక్కువసార్లు వచ్చే అవకాశం ఉంది. అలాగే వీరిలో జలుబు తగ్గడానికి కూడా ఎక్కువ రోజులు పట్టవచ్చు. పెద్దలు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మడం వల్ల, అందులో ఉండే వైరస్ ఎక్కడైనా వ్యాపిస్తుంది. ఇలాంటి చోట ఉండే పిల్లలను జలుబు ఎక్కువగా వేధిస్తుంది. ఉమ్మి ద్వారా టి.బి., స్వైన్‌ఫ్లూ వంటి దీర్ఘకాలిక జబ్బులు వచ్చే ప్రమాదమూ ఉంటుంది. తల్లిపాలు తాగని పిల్లల్లో తరచూ జలుబే కాదు ఏ ఇన్ఫెక్షన్ అయినా ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయి.

**ఎలాంటి నిబంధనలు లేవు** : జలుబుకి ఆహారం విషయంలో ఎలాంటి నిబంధనలు లేవు. అయితే ముక్కులు మూసుకుపోవడం వల్ల పిల్లలు సరిగా తినలేరు. అందుకని తక్కువ తక్కువ ఆహారాన్ని వీలై%నన్ని ఎక్కువసార్లు ఇస్తుండాలి. రెండు - మూడు గంటలకు ఓ సారి పాలిచ్చే తల్లులు పిల్లలకు జలుబు ఉన్నపుడు ఎక్కువ సార్లు ఇస్తుండాలి. పెద్దలు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మడం వల్ల, అందులో ఉండే వైరస్ ఎక్కడైనా వ్యాపిస్తుంది. ఇలాంటి చోట ఉండే పిల్లలను జలుబు ఎక్కువగా వేధిస్తుంది. ఉమ్మి ద్వారా టి.బి., స్వైన్‌ఫ్లూ వంటి దీర్ఘకాలిక జబ్బులు వచ్చే ప్రమాదమూ ఉంటుంది. జలుబు తగ్గకపోగా పిల్లలు గాలి తీసుకునేటప్పుడు, వదిలేటప్పుడు పిల్లికూతలుగా వినిపిస్తుంటాయి. ఎన్నో కారణాల వల్ల వచ్చే ఈ సమస్య నియంత్రణకు బ్రాంకోడయలేటర్ మందులు, నెబులైజేషన్లు అవసరం పడతాయి.పిల్లల్లో సాధారణంగా రెండు నెలలకోసారి జలుబు వస్తూనే ఉంటుంది. ఎదుగుదలలో ఎలాంటి సమస్యలు లేనప్పుడు ఎక్కువ సార్లు జలుబు చేసినా భయపడాల్సిన అవసరం లేదు.

మందులు అక్కరలేదు: జలుబుకు ప్రత్యేకించి మందులు వాడాల్సి అవసరం లేదు. ముక్కులు మూసుకుపోయినప్పుడు మాత్రం సెలె%న్ డ్రాప్స్, జ్వరంగా ఉంటే పారాసిటమాల్ సిరప్ వైద్యుల సలహా మేరకు వాడాలి. జలుబు ఏడు రోజులకు కూడా తగ్గక ఇంకా కొనసాగుతూ ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. యాంటీబయాటిక్స్ వాడనవసరం లేదు. అయితే డాక్టర్ సలహా మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జలుబుకు ప్రత్యేకించి వ్యాక్సిన్లు ఏమీ లేవు. అయితే పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరగడానికి, ఇతర వ్యాధులు రాకుండా ఉండటానికి సమయానుకూలంగా వ్యాక్సిన్లు ఇప్పించడం నిర్లక్ష్యం చేయకూడదు.

**వంటింటి చిట్కాలు:** వెల్లుల్లిని బాగా నలగొట్టి గంటకొకసారి బాగా వాసన పీలుస్తూ, అప్పుడప్పుడు కొన్ని వెల్లుల్లి రెబ్బలు నమిలి మింగాలి. ఇలా చేస్తూ ఉంటే కూడా జలుబు తగ్గుతుంది. ఒక టేబుల్ స్పూన్ తేనెలో హాఫ్ టేబుల్ స్పూన్ దాల్చిన చెక్క పొడిని కలిపి పడుకునేటప్పుడు తాగితే జలుబు ,దగ్గు నుంచి కొంతవరకు ఉపశమనం పొందవచ్చు.

2 లేదా 3 తులసి ఆకులను వాటర్ తో కలిపి చిన్న మంటపై కొంత సేపు ఉడక బెట్టి.. నీళ్లు చల్లారాక పుక్కిలిస్తే గొంతు నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.. తులసి, మిరియాలతో చేసే కషాయం జలుబు సమస్యను అదుపులో ఉంచుతుంది.

# రింగురింగుల జుట్టుతో జాగ్రత్తసుమా!



**రిం**గు రింగుల జుట్టు సాధారణంగా ఉండే జుట్టుకంటే పెళుసుగా ఉండటమేగాకుండా, పొటిపొడిగా ఉంటుంది. కాబట్టి రింగుల జుట్టు ఉన్నవారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. రింగుల జుట్టు ఉన్న వారు షాంపూతో వారానికి ఒక సారైనా తప్పకుండా తలస్నానం చేయాలి. దానివల్ల తలలో చర్మం, వెంట్రుకలు జిడ్డులేకుండా ఉంటాయి. తలస్నానానికి మాయిశ్చరైజింగ్ షాంపూ అయితే మరీ మంచిది. ఇది జుట్టు పొడిపొడిగా ఉంచేందుకు సహకరిస్తుంది. వారంలో వీలనైనన్ని సార్లు షాంపూతో తలస్నానంచేస్తే రింగుల జుట్టు జిడ్డులేకుండా ఆరోగ్యంగా ఉంటుంది. అయితే స్నానం చేసిన తరువాత రింగుల జుట్టును సహజంగానే గాలికి ఆరనివ్వాలి. అలాకాకుండా డ్రయ్యర్‌నుగనుక వాడితే జుట్టు విరిగిపోయే ప్రమాదం ఉంటుంది. అసలే రింగు రింగులుగా ఉన్న జుట్టు మరింతగా రింగులు తిరగకుండా ఉండేందుకు యాంటిఫ్రిజ్ సిరమ్‌ను ఉపయోగించటం ఉత్తమం. ఈ సిరమ్‌ను జుట్టు కుదుళ్లనుంచీ రాస్తే సరిపోతుంది.

# షుగర్ ఎక్కువైతే అనర్థమే



రక్తంలో సుగర్ ఎక్కువయితే అది శరీరంలోని కణాల నుంచి నీటిని తీసుకుంటుంటుంది. దాంతో డిహైడ్రేషన్ కలుగుతుంది. అందుకే రక్తంలో సుగర్ ఎక్కువగా ఉన్నవాళ్లు డయాబెటిక్స్ దాహంతో బాధపడుతుం టారు. డయాబెటిస్ ఉన్నవాళ్లు ఆకలితో ఎందుకు అలమటిస్తుంటారంటే ఎంత తిన్నా జీర్ణమైన ఆహారం కణాలకు చేరదు కాబట్టి. వాటితోబాటు మూత్రానికి ఎక్కువసార్లు పోతున్నా, కారణం లేకుండా బరువు తగ్గిపోతున్నా, అలసట, నీరసం ఎక్కువగా ఉన్నా చూపు అలికినట్లున్నా, గాయాలై త్వరగా మానకుండా ఉన్నా, కాళు చేతుల్లో తిమ్మిర్లుగా ఉంటున్నా, వయసు 30 దాటుతున్నా రక్తపరీక్షల ద్వారా డయాబెటిస్ ఉన్నది లేనిది నిర్ధారణ చేసుకోవాలి. వ్యాధి ఉంటే వైద్యుల సలహా మేరకు జాగ్రత్తపడాలి. డయాబెటిస్‌ని అదుపులో ఉంచుకోవాలి. లేకపోతే అనర్థాలు అధికం. డయాబెటిస్ జబ్బు కాదు గానీ అన్ని జబ్బులకు మూలం, అదుపులో ఉంచు కోకపోతే. ఆర్టెరీస్ రక్తనాళాలు దెబ్బతింటాయి. ముఖ్యంగా సన్నటి రక్తనాళాలకు ముప్పు ఉంటుంది. ఈ రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయే ప్రమాదం ఎక్కువ. అలా రక్తనాళాలలో కొవ్వు పేరుకుపోవడంవల్ల హార్ట్ ఎటాక్ లేక స్ట్రోక్‌లాంటివి రావచ్చు. పెద్ద రక్తనాళాలు మూసుకుపోయే ప్రమాదం ఉంది. కాళ్లలో రక్తనాళాలు దెబ్బతిని, గాంగ్రిన్ లాంటివి కలిగే ప్రమాదాలున్నాయి. అధిక రక్తపోటు కలగవచ్చు. అదీ గుండెకి ప్రమాదమే కదా? ఆహార నియంత్రణ చాలా అవసరం. కొవ్వు పదార్థాల్ని తగ్గించివేయాలి. కడుపునిండా తినకూడదు. ఖాళీ కడుపుతో ఉండకూడదు. నాలుగు గంటలకోసారి కొద్దికొద్దిగా తీసుకోవాలి. డయాబెటిస్‌తో నరాలు దెబ్బతింటాయి. నరాల మీద ఉండే పొర దెబ్బతినడంతో న్యూరోపతి వస్తుంది. రక్తనాళాలు దెబ్బతింటే, వాస్క్యులోపతి అంటారు. పాదవాటి రక్తనాళాలు దెబ్బతిన్నట్లే, పాదవాటి నరాలు దెబ్బతింటాయి. అందుకే పాదాలను జాగ్రత్తగా చూసుకోవాలి. వారానికొకసారైనా గోరు వెచ్చని నీటిలో పాదాల్ని ఉంచి, తర్వాత శుభ్రంగా తుడవాలి. డయాబెటిస్‌వల్ల ఒక్కోసారి మూత్ర పిండాలు పూర్తిగా దెబ్బతినవచ్చు. డయాబెటిక్ వల్ల రెటినోపతి రావచ్చు. కళ్లలోని రెటీనా దెబ్బతినడంవల్ల ఇది వస్తుంది. ఇన్‌ఫెక్షన్స్ త్వరగా రావచ్చు. క్షణాల్లో వ్యాపించవచ్చు. అంగస్తంభన, నరాలు, రక్తనాళాలు దెబ్బతినడంవల్ల తగ్గి దాంపత్య జీవితం దెబ్బతింటుంది. నరాలు దెబ్బడంవల్ల నొప్పి లేకుండా గుండె నొప్పి లాంటివి వస్తాయి. అందుకే దీనిని సైలెంట్ కిల్లర్ అంటారు.

# రిషికేష్ చేరుకున్న విశాఖ శారదా పీఠాధిపతులు

**- జూలై 13వ తేదీ నుండి చాతుర్మాస్య దీక్ష**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : చాతుర్మాస్య దీక్ష చేపట్టేందుకు విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి విశాఖ నుండి బయలుదేరారు. పీఠం ప్రాంగణంలోని దేవతామూర్తుల ఆలయాలను సందర్శించి రిషికేష్ పయనమయ్యారు. పీఠం భక్తులు స్వరూపానందేంద్ర స్వామికి వీడ్కోలు పలికారు. ప్రత్యేక విమానంలో డెహ్రాడూన్ వెళ్ళి అక్కడి నుండి రోడ్డు మార్గం ద్వారా రిషికేష్ చేరుకున్నారు. జూలై 13వ తేదీన గురు పౌర్ణమి రోజున విశాఖ శ్రీ శారదా పీఠాధిపతుల చాతుర్మాస్య దీక్ష ప్రారంభమవుతుంది. సెప్టెంబరు 10వ తేదీ వరకు దీక్ష కొనసాగుతుంది. దీక్ష పూర్తయ్యే వరకు పీఠాధిపతులు రిషికేష్ లోనే ఉంటారు. ఈ దీక్షా కాలాన్ని విశాఖ శ్రీ శారదాపీఠం తపో కాలంగా పరిగణిస్తుంది. ఈ సమయంలో ఆదిశంకరా చార్యుల వారి అద్వైత సిద్ధాంతాన్ని పీఠం నిర్వహణలోని జగద్గురు ఆదిశంకరాచార్యా వేద పాఠశాల విద్యార్థులకు బోధిస్తారు. ఈరోజు నుండి మొదలుపెట్టి దీక్షా కాలం పూర్తయ్యే వరకు ప్రస్థాన త్రయ భాష్యంపై ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామివారికి పీఠాధిపతులు స్వరూపానం దేంద్ర స్వామి స్వయంగా పాఠాలు చెబుతారు. అలాగే సాధువులకు, దండీ స్వాములకు భండారా నిర్వహిస్తారు. రిషికేష్ లో విశాఖ శ్రీ శారదాపీఠం ఆశ్రమానికి ఆనుకుని ఉన్న తీరంలో గంగానదికి నిత్య హారతులను నివేదిస్తారు. అలాగే పీఠ ఆధిష్టాన దైవం శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరులకు పీఠార్చన చేస్తారు. సెప్టెంబరు నెలాఖరుకు తిరిగి విశాఖకు చేరుకుంటారు.



# గీతం అంతర్జాతీయ చెస్ పోటీలు ప్రారంభం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : ప్రపంచ చదరంగ సమాఖ్య (ఫైడ్) మరియు అఖిల భారత చదరంగ సమాఖ్య పర్యవేక్షణలో ఆంధ్ర చదరంగ సంఘం వారం రోజుల పాటు నిర్వహిస్తున్న గీతం యూనివర్సిటీ 3వ వైజాగ్ గ్రాండ్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్-2022 శుక్రవారం ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది చదరంగం క్రీడాకారులు సమక్షంలో ఘనంగా ప్రారంభం అయింది. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు పోటీల డైరక్టర్ కె.వి.వి.శర్మ, భారత చెస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి అతుల్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.భీమారావు, పోటీల ఛీఫ్ ఆర్బిటర్ రవిచంద్రన్, గీతం కేంపస్ లైఫ్ ప్రో-వైస్ ఛాన్సలర్, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ్, ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ కార్యవర్గం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ వివిధ దేశాల నుంచి హాజరైన క్రీడాకారులను అభినందించారు. భవిష్యత్తులో మరి కొన్ని అంతర్జాతీయ క్రీడలకు విశాఖ వేధిక కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు పోటీల డైరక్టర్ కె.వి.వి.శర్మ మాట్లాడుతూ పోటీలలో 1000 మంది క్రీడాకారులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. కేటగిరి-ఎ లో 12 దేశాలు నుంచి 150 మంది ఫిడే రేటింగ్ కలిగిన క్రీడాకారులు పాల్గొంటున్నారని ముఖ్యంగా 15 మంది గ్రాండ్ మాస్టర్స్, 14 మంది ఇంటర్నేషనల్ మాస్టర్స్, ఇద్దరు మహిళా ఇంటర్నేషనల్ మాస్టర్స్, 7 గురు ఫిడే మాస్టర్స్, ఇద్దరు మహిళా ఫిడే మాస్టర్స్, ఇద్దరు కేండిడేట్ మాస్టర్స్ పోటీలకు హాజరైనట్లు వెల్లడించారు. పోటీలలో అంతర్జాతీయ స్థాయి క్లాసికల్ ఫిడే రేటింగ్ కలిగిన గ్రాండ్ మాస్టర్స్ భారత్, తజికిస్తాన్, జార్జియా, బెలారస్, బంగ్లాదేశ్, వియత్నాం, అజరబైజాన్ దేశాలకు చెందిన గ్రాండ్ మాస్టర్స్ ఈ నెల 17వ తేదీ వరకు జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మొదటి రోజు పోటీలను పలువురు గ్రాండ్ మాస్టర్స్ సమక్షంలో ఎమ్.శ్రీభరత్ లాంచనంగా ప్రారంభించారు.



# సమస్యల పరిష్కారం పై చర్యలు తీసుకోండి

**- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :- డయల్ యువర్ మేయర్, స్పందన కార్యక్రమంల ద్వారా వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులకు తెలిపారు. శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాల యంలో ఆమె ఛాంబర్ లో జివిఎంసి ఉన్నతాధికారులతో డయల్ యువర్ మేయర్, స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా విభాగాల వారీగా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, ఎన్ని పరిష్కరించారని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఫిర్యాదే పలుమార్లు రావడంతో సంబంధిత అధికారులను 2, 3 రోజులలో పరిష్కరించాలని ఆదేశించారు. ఒకే సమస్యపై పలుమార్లు ఫిర్యాదు రాకుండా ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన పై వచ్చిన ఫిర్యాదుల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందుకు తగిన విధంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో సమస్యలు పరిష్కరిస్తామని మన వద్దకు వస్తారని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు ఎస్.ఎస్. వర్మ, వై. శ్రీనివాస రావు, ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, జెడి(అమ్రిత్) విజయ భారతి, డిసి(రెవెన్యూ) పి. నల్లనయ్య, చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర రావు, పర్యవేక్షక ఇంజినీర్లు రాజా రావు, విని కుమార్, శ్యాంసన్ రాజు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ ఉద్యోగుల సహకార బ్యాంకు కార్యాలయాన్ని ప్రారంభించిన టీటీడీ చైర్మన్



తిరుమల (విజయభాను న్యూస్): టీటీడీ ఉద్యోగుల సహకార బ్యాంకు కార్యాలయాన్ని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. గత 40 సంవత్సరాలుగా టీటీడీ పరిపాలన భవనంలో ఉన్న బ్యాంకు కార్యాలయాన్ని రూ 20 లక్షలతో ఆధునీకరించారు.

ఇందులో సెంట్రల్ ఏసీ, కంప్యూటర్లు, ఆధునిక సాఫ్ట్వేర్, ఫర్నీచర్ ఏర్పాటు చేశారు.

# గ్రీన్ విశాఖలో భాగంగా విశాఖవేలీ స్కూల్ ను గ్రీన్ విశాఖవేలీ స్కూల్ గా మార్చాలి

**జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున**





విశాఖపట్నం (విజయభాను న్యూస్) :విశాఖవేలీ పాఠశాలలో విద్యార్థుల కోసం నూతనంగా కొనుగోలు చేసిన వాహనాలను జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, మునిసిపల్ కమిషనర్ లక్ష్మీషా తో కలిసి ప్రారంభించారు. శుక్రవారం ఉదయం విశాఖవేలి స్కూల్ కొనుగోలు చేసిన 6 బస్సులను (సి.ఎన్.జి.) జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యలకి, క్రీడా స్ఫూర్తికి, నైపుణ్యాలకు నిలువెత్తు ఉదాహరణగా నిలబడే విశాఖ వేలీ పాఠశాల సి.ఎన్.జి. వాహనాలు సమకూర్చుకోవడం ఆనందదాయకమన్నారు.

విశాఖను గ్రీన్ విశాఖగా మార్చే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో విశాఖ వేలి స్కూల్ మొట్టమొదటి సారిగా విద్యార్థుల కోసం 6 బస్సులను (సి.ఎన్.జి.) వాహనాలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ శ్రీమతి డా. ఈశ్వరీ ప్రభాకర్ మాట్లాడుతూ విశాఖ వేలి స్కూల్ అభివృద్ధి లో భాగంగా, పాఠశాలలోని బస్సులు కాల పరిమితి దాటినందువల్ల, ఆరు కొత్తబస్సుల కొనుగోలు చేసి వాహనాలకు పూజ చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో మరే ఇతర కాలేజీలు, స్కూల్స్ నందు సి.ఎన్.జి. వాహనాలు లేవన్నారు.

విశాఖ వేలీ పాఠశాల అభివృద్ధిలో భాగంగా అదనపు భవనాలను నిర్మాణాలకి సంబంధించి ప్రతి పాదనలను జిల్లా కలెక్టర్ వారికి సమర్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో,డిస్ట్రిక్ట్ ట్రాన్స్ పోర్టు కమిషనర్ రాజా రత్నం, పాఠశాల కార్యదర్శి, సమన్వయకర్త ప్రొ.తిమ్మారెడ్డి, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ డి.ఎస్.వర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com